KANCHARLA
# మనసులో మాట
నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం..
సంచలన తెలుగు దిన పత్రిక
## కోస్తాంధ్ర
రాజమహేంద్రవరం | కాకినాడ | కోనసీమ
అమలాపురం | తణుకు | ఏలూరు | భీమవరం
ఆదివారం 30 ఆగస్టు 2026 పేజీలు 16




# కాకినాడ ఫిషింగ్ హార్బర్ ఆధునీకరణ పనుల జాప్యంపై
# ఎంపీ తీవ్ర ఆగ్రహం

- దిశా సమావేశంలో మారిటైమ్ బోర్డు అధికారులను నిలదీసిన ఎంపీ
- వారం రోజుల్లోగా సమాధానం చెప్పాలని అల్టిమేటం
- కాకినాడ ఎంపి తంగేళ్ల ఉదయ శ్రీనివాస్

**కాకినాడ (మనసులో మాట) ఆగస్టు 29**

కాకినాడ ఫిషింగ్ హార్బర్ ఆధునీ కరణకు కేంద్ర ప్రభుత్వం రూ.72.42 కోట్ల నిధులు మంజూరు చేసి మూడు నెలలు గడుస్తున్నా పనులు ప్రారంభించక పోవడం పై కాకినాడ పార్లమెంట్ సభ్యుడు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిధులు అందుబాటులో ఉన్నప్పటికీ ఇప్పటివరకు టెండర్లు కూడా పిలవ లేదని మారిటైమ్ బోర్డు అధికారులను నిలదీశారు. శనివారం జడ్పీ సమావేశ మందిరంలో ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన 'దిశా' కమిటీ ..మిగతా 2లో






# నాసిక్ కుంభమేళా టెక్నాలజీ..
# గోదావరి పుష్కరాల్లో అమలు

- కుంభమేళా సాంకేతికతతో గోదావరి పుష్కరాల నిర్వహణ
- కుంభమేళా విధానాలతో గోదావరి పుష్కరాలకు పకడ్బందీ ఏర్పాట్లు
- క్రౌడ్ మేనేజ్‌మెంట్, ట్రాఫిక్, ఆరోగ్యం పారిశుధ్యం, డిజిటల్ పిలిగ్రిమ్ మేనేజ్‌మెంట్‌పై దృష్టి
- ఏఐ, సీసీ కెమెరాలు, సెన్సార్లు, కమాండ్ కంట్రోల్ సెంటర్ల వినియోగానికి ప్రాధాన్యం

**ఈస్ట్ గోదావరి (మనసులో మాట) ఆగస్టు 29**

వచ్చే 2027లో మహారాష్ట్ర ప్రభుత్వం నిర్వహించ నున్న నాసిక్ కుంభమేళా కోసం రూపొందిస్తున్న సాంకేతిక ప్రణాళికలు, వాటిని రాబోయే గోదావరి పుష్కరాలకు ఏ విధంగా అన్వయించు కోవచ్చనే అంశాలపై మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎస్. సురేష్ కుమార్ సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో నాసిక్ కుంభమేళాకు సాంకేతిక ప్రణాళికలను రూపొందిస్తున్న సుభాష్ పాటిల్, ఆయన బృందం నాసిక్ నుంచి ..మిగతా 2లో

## కోనసీమ తిరుమల వాడపల్లి వెంకన్న సేవలో రఘురామకృష్ణంరాజు


9

# తెలుగు విశ్వవిద్యాలయాన్ని పూర్వ వైభవానికి తీసుకొస్తాం

- అభివృద్ధికి ప్రజా ప్రతినిధుల సంపూర్ణ సహకారం అందిస్తాం
- ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి
- ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి

**రాజమహేంద్రవరం (మనసులో మాట) ఆగష్టు 29**

తెలుగు భాష, సంస్కృతి, సాహిత్య పరిరక్షణకు ప్రతీకగా నిలిచిన పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, బొమ్మూరు ప్రాంగణాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసి పూర్వ వైభవానికి తీసుకురావడానికి ప్రజాప్రతినిధులుగా తమ వంతు సంపూర్ణ సహకారం అందిస్తామని రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యురాలు ..మిగతా 2లో



మనసులోమాట

# కాకినాడ ఫిషింగ్ హార్బర్ ఆధునీకరణ పనుల జాప్యంపై ఎంపీ తీవ్ర ఆగ్రహం




(మొదటిపేజీ తరువాయి)

సమావేశంలో ఫిషింగ్ హార్బర్ ఆధునీకరణ అంశం చర్చకు వచ్చింది. ఈ సందర్భంగా మారిటైమ్ బోర్డు అధికారుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు.గత ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం మత్స్యకారులకు ఇచ్చిన హామీ మేరకు కాకినాడ ఫిషింగ్ హార్బర్‌ను ఆధునీకరించేందుకు కేంద్రం నుంచి నిధులు మంజూరు చేయాలని గత ఏడాది ఆగస్టులో తాను కేంద్ర మంత్రికి లేఖ రాశానని ఎంపీ తెలిపారు. కూటమి ప్రభుత్వ ప్రజాప్రతినిధుల సమిష్టి కృషితో కేంద్ర ప్రభుత్వం రూ.72.42 కోట్ల నిధులు మంజూరు చేసిందని, ఈ ఏడాది జూన్‌లో పరిపాలనా అనుమతులు కూడా జారీ అయ్యాయని చెప్పారు. కేంద్రం నుంచి నిధులు మంజూరై, పరిపాలనా అనుమతులు వచ్చినా మూడు నెలలుగా పట్టించుకోకపోవడంతో అసలు ఎందుకీ నిర్లక్ష్యం?అంటూ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ అధికారులను నిలదీశారు.ఫిషింగ్ హార్బర్ ఆధునీకరణ పనుల్లో జాప్యం వెనుక ప్రైవేట్ పోర్టు ప్రయోజనాలు ఉన్నాయనే విమర్శలు వస్తున్నాయని సమావేశంలో ఎంపీ ప్రస్తావించారు.మత్స్యకారులకు ప్రయోజనం చేకూర్చే ఈ కీలక ప్రాజెక్టును కావాలనే ఆలస్యం చేస్తున్నారనే అనుమానాలకు అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.హార్బర్ ఆధునీకరణ పూర్తయితే వేలాది మంది మత్స్యకారులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరడంతో పాటు, వారి జీవనోపాధి మరింత మెరుగు పడుతుందని ఎంపీ అన్నారు . ఇలాంటి కీలకమైన ప్రాజెక్టుపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు.ఈ అంశంపై మారిటైమ్ బోర్డు ఎస్ఈ పద్మశ్రేణి ఇచ్చిన సమాధానాలపై ఎంపీ అసంతృప్తి వ్యక్తం చేశారు. దీంతో జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని, ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కృషితో కేంద్రం నుంచి మంజూరైన నిధులను సద్వినియోగం చేసుకుని ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు. కేంద్రం నుంచి నిధులు తీసుకురావడంలో ప్రజాప్రతినిధులు కృషి చేస్తుంటే.. వాటిని అమలు చేయాల్సిన అధికారులు ఫైళ్లను కదపకుండా కాలయాపన చేయడం ఎంతమాత్రం సహించేది లేదు" అని ఎంపీ స్పష్టం చేశారు. మత్స్యకారుల ప్రయోజనాల కోసం మంజూరైన ఒక్క రూపాయి కూడా వృథా కాకుండా ఫిషింగ్ హార్బర్ ఆధునీకరణ పనులు వేగంగా ప్రారంభించే వరకు తాను ఈ అంశాన్ని వదిలిపెట్టేది లేదని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తేల్చిచెప్పారు.ఇప్పటికైనా పోర్టు, మారిటైమ్ బోర్డు అధికారులు అలసత్వం వీడి పనులు ఎప్పుడు చేపడతారో వారంలోగా సమాధానం చెప్పాలని ఎంపీ ఉదయ్ శ్రీనివాస ఆదేశించారు.

# నాసిక్ కుంభమేళా టెక్నాలజీ.. గోదావరి పుష్కరాల్లో అమలు

(మొదటిపేజీ తరువాయి)



కుంభమేళా కోసం చేపడుతున్న ఏర్పాట్లు, సాంకేతిక విధానాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా సుభాష్ పాటిల్ మాట్లాడుతూ నాసిక్ కుంభమేళా కోసం మహారాష్ట్ర ప్రభుత్వం శాశ్వత అథారిటీతో పాటు సెక్రటేరియట్‌ను ఏర్పాటు చేసిందని తెలిపారు. పుష్కరాలు వంటి భారీ స్థాయి కార్యక్రమాలకు తాత్కాలిక ఏర్పాట్ల కంటే ముందస్తుగా శాశ్వత సాంకేతిక, పరిపాలనా వ్యవస్థలు ఏర్పాటు చేసుకోవడం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని పేర్కొన్నారు. నాసిక్ కుంభమేళా ఏర్పాట్లను ప్రధానంగా క్రౌడ్ అండ్ సేఫ్టీ మేనేజ్‌మెంట్, మొబిలిటీ అండ్ ట్రాఫిక్, ఆరోగ్యం పారిశుధ్యం డిజిటల్ పిలిగ్రిమ్ మేనేజ్‌మెంట్ అనే నాలుగు విభాగాలుగా విభజించినట్లు తెలిపారు. ఆయా విభాగాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సీసీటీవీ కెమెరాలు, సెన్సార్లు, కమాండ్ కంట్రోల్ సెంటర్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నట్లు వివరించారు. నాసిక్‌లో కొన్ని ప్రధాన ఘాట్లు మాత్రమే ఉన్నాయని, అయితే గోదావరి పరివాహక ప్రాంతంలో పుష్కర ఘాట్లు విస్తృతంగా విస్తరించి ఉన్నందున, ఇక్కడి భౌగోళిక పరిస్థితులు, ఘాట్ల విస్తృతి, భక్తుల రాకపోకలను దృష్టిలో ఉంచుకుని తగిన విధంగా ఏర్పాట్లు చేపట్టాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎస్. సురేష్ కుమార్ సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి సీసీటీవీ ఏర్పాట్లు, ఇతర సాంకేతిక సేవల కోసం ప్రత్యేక గుర్తింపు పొందిన ఏజెన్సీల సహకారం తీసుకుంటున్నారా అని ప్రశ్నించగా, సంబంధిత రంగాల్లో అనుభవం, నైపుణ్యం కలిగిన ఏజెన్సీల సేవలను వినియోగించు కుంటున్నట్లు సుభాష్ పాటిల్ వివరించారు.

మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా సాంకేతిక పరమైన అన్ని సేవలకు ఒకే సంస్థను ఎంపిక చేస్తున్నారా, లేక ప్రతి సర్వీసుకు ప్రత్యేక సంస్థల సేవలను వినియోగించు కుంటున్నారా అని ప్రశ్నించారు. దీనికి స్పందించిన సుభాష్ పాటిల్ ఒకే సంస్థ అన్ని రంగాల్లో నైపుణ్యం కలిగి ఉండటం సాధ్యం కాదని, అందువల్ల సంబంధిత రంగంలో మంచి సేవలు అందించగల నిపుణ సంస్థలను ఎంపిక చేసి వారి సేవలను వినియోగించుకుంటున్నట్లు తెలిపారు.

గోదావరి పుష్కరాల నిర్వహణ కాలం, ఘాట్ల సంఖ్య, విస్తృతి తదితర అంశాలు నాసిక్ కుంభమేళా విధానానికి భిన్నంగా ఉన్నప్పటికీ, అక్కడ అనుసరిస్తున్న అధునాతన సాంకేతిక విధానాలను స్థానిక అవసరాలకు అనుగుణంగా రూపొందించుకుని గోదావరి పుష్కరాల్లో వినియోగించుకోవాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ సురేష్ కుమార్ అధికారులకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్పీ నర్సింహ కిషోర్, జాయింట్ కలెక్టర్ మేఘా స్వరూప్, మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా, పుష్కరాల స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఏ. మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# తెలుగు విశ్వవిద్యాలయాన్ని పూర్వ వైభవానికి తీసుకొస్తాం

(మొదటిపేజీ తరువాయి)

దగ్గుబాటి పురందేశ్వరి, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు. బొమ్మూరులోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం ప్రాంగణంలో 75 లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణానికి (రూడా గ్రాంట్) శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, రాజమహేంద్రవరం రూరల్ శాసనసభ్యుడు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, రాజమహేంద్రవరం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (రూడా) చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ పురందేశ్వరి మాట్లాడుతూ, తన తండ్రి, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావుకు తెలుగు భాష, సంస్కృతిపై ఉన్న అపారమైన అభిమానం, తెలుగు సంస్కృతిని పరిరక్షించాలనే ఉన్నత ఆశయంతో తెలుగు విశ్వ విద్యాలయాన్ని స్థాపించారని గుర్తుచేశారు. ఇంతటి ప్రతిష్టాత్మక సంస్థ ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలను వైస్ ఛాన్సలర్‌తో చర్చించామని, విశ్వవిద్యాలయ అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టేందుకు ప్రజాప్రతినిధులుగా పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు.విశ్వవిద్యాలయానికి గతంలో 45 ఎకరాల భూమి కేటాయించగా, వివిధ సంస్థలకు భూమి కేటాయింపుల అనంతరం ప్రస్తుతం సుమారు 30 ఎకరాలు అందుబాటు లో ఉన్నాయని తెలిపారు. మిగిలిన భూమి, ప్రాంగణ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనపై కూడా దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు.

విశ్వవిద్యాలయ అంతర్గత రహదారుల నిర్మాణానికి ఎంపీ జీవీఎల్ నరసింహారావు, రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి చొరవతో పాటు ఆర్ యు డి ఏ చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి సహకారం అందించారని ఆమె తెలిపారు. రహదారి నిర్మాణం పూర్తయితే విశ్వవిద్యాలయ ప్రాంగణానికి రాకపోకలు మరింత సులభతరం కావడంతో పాటు మౌలిక వసతులు మెరుగు పడతాయని ఆమె తెలిపారు. అలాగే శ్రావణ పౌర్ణమి, రాఖీ పండుగను పురస్కరించుకుని సోదర, సోదరీమణులందరికీ ఎంపీ పురందేశ్వరి శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు భాషకు మరింత ప్రాధాన్యం ఇవ్వాలి, విశ్వవిద్యాలయ అభివృద్ధికి రూ.20 కోట్ల నిధుల సమీకరణకు కృషి ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి.రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ, మాతృభాష పరిరక్షణ, అభివృద్ధికి మరింత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. తమిళనాడు, కేరళ తదితర రాష్ట్రాలతో పోలిస్తే మన ప్రాంతంలో మాతృభాష అభివృద్ధి, వినియోగం విషయంలో ఇంకా ముందుకు వెళ్లాల్సి ఉందని తెలిపారు. కార్యక్రమంలో యూనివర్సిటీ వి.సి మునిరత్నం నాయుడు, జిల్లా బిజెపి అధ్యక్షులు పిక్కి నాగేంద్ర, రాష్ట్ర హెల్త్ వింగ్ ప్రధాన కార్యదర్శి గోరంట్ల రవి రామ్ కిరణ్, రూరల్ మండలం తెదేపా అధ్యక్షులు మత్సేటి ప్రసాద్, రాష్ట్ర వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు వాసిరెడ్డి రాంబాబు, పందురి అప్పారావు, యానాపు యేసు, కూటమి నాయకులు తలారి మూర్తి, కొయ్యన కుమారి, ఆళ్ల ఆనందరావు, సావాడ శ్రీనివాసరెడ్డి, ఒంటెద్దు స్వామి, గుర్రాల వెంకట్రావు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆన్లైన్ గేమ్‌తో మహిళ ను ఇబ్బంది పెట్టిన వ్యక్తి అరెస్ట్

**నూజివీడు(మనసులో మాట) ఆగస్ట్ 29:**

నూజివీడు పట్టణంలోని డీఎస్పీ కార్యాలయంలో శనివారం పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. నూజివీడు డి.ఎస్.పి కే వి వి ఎన్ వి ప్రసాద్ మాట్లాడుతూ నూజివీడు పట్టడానికి చెందిన ఓ మహిళ ఆన్లైన్ ద్వారా లూడో గేమ్ ఆడుతుండగా మహారాష్ట్రకు చెందిన మోహన్ అనే వ్యక్తి తో పరిచయం ఏర్పడినట్లు చెప్పారు. ఆ వ్యక్తి మహిళ నుండి, మరికొంత సాంకేతిక పరిజ్ఞానంతో కొన్ని ఫోటోలు, కొంత వ్యక్తిగత సమాచారం, బంధుమిత్రుల ఫోన్ నెంబర్లు సేకరించడం జరిగిందన్నారు. ఇలా సేకరించిన ఫోటోలను అసభ్యంగా తయారు చేసి మహిళకు పరిచయస్తులు, బంధుమిత్రులకు పోస్టు చేయడంతో అవమానంగా భావించిన మహిళ కుటుంబ సభ్యులు ఆత్మహత్య చేసుకునే ప్రయత్నం చేశారని తెలిపారు.

ఈ సమాచారం తెలుసుకున్న నూజివీడు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఐవీ నాగేంద్ర కుమార్ బాధిత మహిళ కుటుంబానికి కౌన్సిలింగ్ ఇవ్వడం ద్వారా ఆత్మహత్య ప్రయత్నం విరమించినట్లు వివరించారు. బాధిత మహిళ కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామన్నారు. మహారాష్ట్రకు చెందిన మోహన్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని కోర్టుకు హాజరు పరిచామన్నారు. ఆన్లైన్ గేమ్స్, సోషల్ మీడియాలతో తస్మాత్ జాగ్రత్త అంటూ డిఎస్పి హెచ్చరించారు. వ్యక్తిగత ఫోటోలు, సమాచారాన్ని ఎవరికీ అందించవద్దన్నారు. తెలియని వారితో చాటింగ్ చేయడం, అనవసరపు లింకులు ఓపెన్ చేయడం ఎంతో ప్రమాదకరమన్నారు. ప్రెస్ మీట్ కార్యక్రమంలో నూజివీడు రూరల్ సీఐ ఐవి నాగేంద్ర కుమార్, పట్టణ ఎస్సై లక్ష్మణ్ బాబు పాల్గొన్నారు.





## పెంటపాడులో సామూహిక సప్త శనివార వ్రతం

**తాడేపల్లిగూడెం (మనసులో మాట) ఆగస్టు 29 :**

పెంటపాడు కోనేరు చెరువు గట్టున వేంచేసియున్న శ్రీ షిరిడి సాయిబాబా వారి మందిరంలో శనివారం సామూహిక సప్త శనివార వ్రతం నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ కొవ్వూరి లక్ష్మణరెడ్డి ఆధ్వర్యంలో ఓగేటి మధుబాబు బ్రహ్మత్మంలో ఈ పూజా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ లక్ష్మణ రెడ్డి మాట్లాడుతూ గతంలో గ్రామ పెద్దల సమక్షంలో సప్త శనివార వ్రత కార్యక్రమం జరిగిందన్నారు. తదుపరి కొంతకాలం నిలిచిపోయిందన్నారు. భక్తుల అభ్యర్ధన మేరకు నేడు తిరిగి ప్రారంభించినట్లు వివరించారు. భక్తులకు మంగళ ద్రవ్యాలు ఉచితంగా అందజేసినట్లు తెలిపారు. ఇంటిలోని మహిళలు 7 శనివారాల పాటు ఈ వ్రతాన్ని ఆచరిస్తారని తెలిపారు. అయితే, ఒకే రోజు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. శ్రీవారి ఆశీస్సులు ప్రజలకు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ అర్చకులు ఓగేటి మధుబాబు మాట్లాడుతూ విఘ్నేశ్వర పూజ, మండపారాధన, సప్తగిరుల ఆవాహన వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. మహిళలు, భక్తులు విరివిగా పాల్గొన్నారు.



## ఇర్రిపాకలో ఘనంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

- 200 మంది మహిళలకు కంబాల దంపతులు సౌజన్యంతో బంగారు రూపులు, పట్టుచీరలు పంపిణీ

**గోకవరం, (మనసులో మాట), ఆగస్టు 29 :**



శ్రావణ శుక్రవారం, పౌర్ణమి సందర్భంగా జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలోని ప్రసిద్ధ శివ కేశవుల క్షేత్రంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ, మణి దంపతుల సమక్షంలో ఇర్రిపాక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమానికి విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జగ్గంపేట నియోజకవర్గ బీఎల్ఏ1 కంబాల శ్రీనివాసరావు, పద్మావతి దేవి, (గంగారత్నం) దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆలయ అర్చకులు కంబాల శ్రీనివాసరావు దంపతులకు పూర్ణకుంభ స్వాగతం పలికి, వేదమంత్రోచ్చారణల మధ్య ఆశీర్వచనాలు అందించారు. అనంతరం శివ కేశవులను దర్శించుకుని, వరలక్ష్మీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జ్యోతుల నెహ్రూ, కంబాల శ్రీనివాసరావు దంపతులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఆధ్యాత్మికంగా విరాజిల్లుతున్న ఇర్రిపాక శివ కేశవుల క్షేత్రంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆహ్వానం మేరకు సామూహిక వరలక్ష్మీ వ్రతాల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. శ్రావణ శుక్రవారం పవిత్ర రోజున వ్రతాలు నిర్వహిస్తున్న మహిళలకు తన వంతుగా బంగారు రూపులు, పట్టుచీరలను అందించాలని సంకల్పించినట్లు తెలిపారు. హిందూ ధర్మ పరిరక్షణతో పాటు మహిళల్లో హైందవ చైతన్యం పెంపొందించాలనే ఉద్దేశంతో శ్రావణమాసంలో మహిళలకు పట్టు చీరలు, బంగారు రూపులు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు ఎంతో గొప్పవని, వాటిని ప్రతి ఒక్కరూ ఆచరించాలని, మన దేశం విశ్వగురువుగా నిలవాలని ఆకాంక్షించారు.

జగ్గంపేట, రాజానగరం, రంపచోడవరం నియోజకవర్గాల్లో నూతన ఆలయాల నిర్మాణం, శిథిలావస్థలో ఉన్న ఆలయాల అభివృద్ధితో పాటు విద్య, వైద్యం, ఆర్థిక సహాయ కార్యక్రమాలకు సొంత నిధులతో కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ కంబాల శ్రీనివాసరావు చేస్తున్న సేవలు మరువలేనివని, హిందూ ధర్మ పరిరక్షణకు ఆయన చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఇర్రిపాక శివ కేశవుల పుణ్యక్షేత్రం నిరంతరం ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లేలా ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 4న అష్టలక్ష్మి ఆలయానికి తన చేతుల మీదుగా శంకుస్థాపన జరుగుతుందని, సెప్టెంబర్ 5న రామాలయానికి కంబాల శ్రీనివాసరావు చేతుల మీదుగా శంకుస్థాపన నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అనంతరం సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించిన 200 మంది మహిళలకు బంగారు రూపులు, పట్టుచీరలు, పసుపు కుంకుమలను జోతుల నెహ్రూ-మణి



దంపతులు, కంబాల శ్రీనివాసరావు-పద్మావతి దేవి-(గంగారత్నం) దంపతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





మనసులోమాట

# పుష్కర భక్తులకు మెరుగైన సౌకర్యాలు
# క్రౌడ్ మేనేజ్‌మెంట్‌కు పటిష్ట ప్రణాళిక

- ఎంట్రీ, ఎగ్జిట్‌కు వేర్వేరు మార్గాలు
- గోదావరి పుష్కర ఏర్పాట్లపై క్షేత్రస్థాయి కసరత్తు





**రాజమహేంద్రవరం (మనసులో మాట) ఆగస్టు 29**

ఘాట్లు, ఆలయాల వద్ద రద్దీ నియంత్రణకు ముందస్తు చర్యలు భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా పుష్కర మాస్టర్ ప్లాన్గోదావరి పుష్కరాలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున వారికి మెరుగైన సౌకర్యాలు, సురక్షితమైన రాకపోకలు కల్పించడంతో పాటు క్రౌడ్ మేనేజ్‌మెంట్‌కు ముందస్తు చర్యలు చేపట్టడమే క్షేత్రస్థాయి పర్యటన ముఖ్య ఉద్దేశ్యమని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. పుష్కర ఘాట్లు, ప్రముఖ ఆలయాలు, రవాణా, పార్కింగ్, పుష్కర నగరాలు తదితర ప్రాంతాల్లో భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేయడానికి క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించి కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. శనివారం జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్, జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, రెవెన్యూ, పోలీస్, ఆర్ఎంసీ, దేవాదాయ తదితర సమన్వయ శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యటించారు.

ఈ సందర్భంగా కోటిలింగాల ఘాట్‌కు చేరుకునే మార్గాలు, ఘాట్ పరిసరాలు, శ్రీ ఉమా కోటిలింగేశ్వర స్వామి దేవస్థానం, లూథర్‌గిరి, పరిసర ప్రాంతాలను పరిశీలించారు. అదే సమయంలో ఆర్ట్స్ కళాశాల వద్ద చేపట్టనున్న ఏర్పాట్ల పై చర్చించారు. ఆయా ప్రాంతాల్లో భక్తుల రాకపోకలు, పార్కింగ్, బస్సుల నిర్వహణ, నడక మార్గాలు, క్యూలైన్లు, ఎంట్రీ ఎగ్జిట్ మార్గాలు తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పుష్కరాల సమయంలో భక్తుల తాకిడికి అనుగుణంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై క్షేత్రస్థాయిలో అధికారులతో చర్చించారు.

కోటిలింగాల ఘాట్‌కు భక్తులు చేరుకునే మార్గాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు. భక్తులను ఒకేసారి ఘాట్లకు అనుమతించకుండా దశలవారీగా తరలించడం ద్వారా రద్దీని సమర్థవంతంగా నియంత్రించాలని, పోలీస్ శాఖ రూపొందించిన క్రౌడ్ మేనేజ్‌మెంట్ ప్రణాళికను మరింత శాస్త్రీయంగా రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు. ఘాట్ల వద్ద భక్తుల ప్రవేశం, నిష్క్రమణకు వేర్వేరు మార్గాలను ఏర్పాటు చేసి రాకపోకలు సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

కోటిలింగాల ఘాట్ వద్ద ఉన్న శ్రీ ఉమా కోటిలింగేశ్వర స్వామి దేవస్థానంలో భక్తుల ప్రవేశ మార్గం, వెలుపలకు వచ్చే మార్గం, క్యూలైన్ల నిర్వహణ తదితర అంశాలపై దేవస్థానం ఈఓతో కలెక్టర్, ఎస్పీ చర్చించారు. భక్తుల తాకిడికి అనుగుణంగా పుష్కర ఘాట్ల వద్ద అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని, తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, వైద్య, భద్రత తదితర ఏర్పాట్లను సమన్వయంతో చేపట్టాలని సూచించారు. అదే విధంగా జిల్లా వ్యాప్తంగా అన్ని ఘాట్లు, దేవాలయాల వద్ద భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఎంట్రీ, ఎగ్జిట్ మార్గాలను పకడ్బందీగా ఏర్పాటు చేయాలని తెలిపారు.

పుష్కర స్నానాల కోసం వచ్చే భక్తుల కోసం లూథర్‌గిరి, ఆర్ట్స్ కళాశాల ప్రాంతాల్లో సెటిల్ బస్సుల కోసం తాత్కాలిక బస్‌స్టాండ్లు ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆయా ప్రాంతాల నుంచి పుష్కర ఘాట్లకు భక్తులు సురక్షితంగా చేరుకునేందుకు ప్రత్యేక నడక మార్గాలను ఏర్పాటు చేయడంతో పాటు రాకపోకలకు విడివిడిగా మార్గాలు రూపొందించనున్నట్లు వెల్లడించారు.

జిల్లా వ్యాప్తంగా పుష్కర ఘాట్లు, ప్రముఖ దేవాలయాల వద్ద క్రౌడ్ మేనేజ్‌మెంట్‌పై ప్రత్యేక బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటించి నివేదికలు అందించాలని ఆదేశించారు. రెవెన్యూ, పోలీస్, స్థానిక సంస్థలు, ఇంజనీరింగ్, దేవాదాయ తదితర శాఖలతో సమన్వయ కమిటీలను ఏర్పాటు చేసి, స్థానిక ప్రజాప్రతినిధులు, ఆయా ప్రాంతాలపై అవగాహన కలిగిన వారి సూచనలను పరిగణనలోకి తీసుకుని సమగ్ర మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలని సూచించారు. పుష్కరాల కోసం రూపొందించే కార్యాచరణ ప్రణాళిక భవిష్యత్ అవసరాలకు కూడా ఉపయోగపడేలా ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.



**క్రౌడ్ మేనేజ్‌మెంట్‌పై ప్రత్యేక దృష్టి**
**ఎస్పీ డి. నరసింహ కిశోర్**

గోదావరి పుష్కరాల సందర్భంగా ఘాట్లు, ఆలయాలు, రహదారులు, పార్కింగ్ ప్రాంతాల్లో భక్తుల రద్దీని సమర్థవంతంగా నియంత్రించేందుకు ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపడుతున్నామని జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ తెలిపారు. భక్తుల రాకపోకలకు ఎంట్రీ, ఎగ్జిట్ మార్గాలను వేర్వేరుగా ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన ప్రాంతాల్లో బ్యారికేడింగ్, క్యూలైన్లు, ట్రాఫిక్ డైవర్షన్లు, పార్కింగ్ నియంత్రణ వంటి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. పార్కింగ్ ప్రాంతాల నుంచి భక్తులను దశలవారీగా ఘాట్లకు తరలించేలా ప్రణాళిక రూపొందిస్తున్నామనిఅత్యవసర సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రత్యేక మార్గాలను అందుబాటులో ఉంచుతామని పేర్కొన్నారు.

అన్ని శాఖలతో సమన్వయం చేసుకుంటూ క్షేత్రస్థాయిలో పరిస్థితులను నిరంతరం పరిశీలించి భక్తులకు సురక్షితమైన పుష్కర అనుభూతి కల్పించేలా చర్యలు చేపడతామని ఎస్పీ తెలిపారు.పర్యటనలో జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, స్పెషల్ ఆఫీసర్ మహేష్, డీఎస్పీ వై. శ్రీకాంత్, సిటీ ప్లానర్ జి.వి.ఎస్.ఎన్. మూర్తి, ఈఈ (ఆర్ఎంసీ) మదర్షా అలీ, సీఐ (ట్రాఫిక్) నబి, సీఐ (వన్‌టౌన్) విజయ శంకర్, దేవాదాయ శాఖ అధికారులు, ఆర్ఎంసీ అధికారులు, రెవెన్యూ, పోలీస్, ఇంజనీరింగ్, ఇతర సమన్వయ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఒడిశాలో తెలుగు రైతుల ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం అంగీకారం

- సుమారు 50 వేల మంది తెలుగు రైతులకు ఊరట
- ఎంపీ పురందేశ్వరి

**రాజమహేంద్రవరం (మనసులో మాట) ఆగస్టు 29**

ఒడిశా రాష్ట్రంలో వరి సాగు చేస్తున్న తెలుగు రైతులు ఎదుర్కొంటున్న ధాన్యం కొనుగోలు సమస్యకు పరిష్కారం లభించడం పట్ల రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి హర్షం వ్యక్తం చేశారు. ఒడిశాలో వ్యవసాయం చేస్తున్న సుమారు 50 వేల మంది తెలుగు రైతులకు ఈ నిర్ణయం ఎంతో ఊరటనిస్తుందని ఆమె తెలిపారు.ఇటీవల పెదపూడి మండలానికి చెందిన పలువురు రైతులు ఒడిశాలో తాము సాగు చేస్తున్న వరి ధాన్యాన్ని అక్కడి ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో ఎదుర్కొంటున్న ఇబ్బందులను అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. రైతుల సమస్యను తెలుసుకున్న ఎమ్మెల్యే వెంటనే స్పందించి ఎంపీ పురందేశ్వరి ని కలిసి సమస్యను వివరించారు.రైతుల సమస్యను సానుకూలంగా పరిగణించిన ఎంపీ పురందేశ్వరి వెంటనే ఒడిశా ప్రభుత్వంలోని సంబంధిత మంత్రులతో ఫోన్‌లో మాట్లాడి, తెలుగు రైతుల ధాన్యం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రైతుల ఇబ్బందులను వారి దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి చొరవ చూపారు. ఎంపీ పురందేశ్వరి విజ్ఞప్తికి స్పందించిన ఒడిశా ప్రభుత్వం తెలుగు రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసేందుకు అంగీకరించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఎంపీ పురందేశ్వరి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమస్య పరిష్కారానికి సహకరించిన ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబు ఒడిశా ఆర్ అండ్ బి మంత్రి పృథ్వీరాజ్ హరిచందన్, సివిల్ సప్లయిస్ మంత్రి కృష్ణ చంద్ర పాత్ర, ఒడిశా వ్యవసాయ, రైతు సాధికారత మంత్రి కనక్ వర్ధన్ సింగ్ డియో కి ఎంపీ పురందేశ్వరి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.రైతులు ఏ రాష్ట్రంలో వ్యవసాయం చేసిన వారి కష్టానికి ఫలితం దక్కాలని రైతుల సమస్యలను పురస్కరించుకొని అవసరమైన ప్రతి వేదికపై వారి తరపున కృషి చేస్తానని ఎంపీ పురందేశ్వరి తెలిపారు.



మనసులో మాట
KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక



# వ్యవహారిక భాషకు ఆధ్యుడు గిడుగు రామ్మూర్తి

**తాడేపల్లిగూడెం (మనసులో మాట) ఆగస్టు 29 :**

వ్యవహారిక భాషకు ఆంధ్రుడు గడుగు రామ్మూర్తి అని ప్రొహిబిషన్ & ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ సూపరింటెండెంట్ (విజయవాడ) బంగార్రాజు అన్నారు. శనివారం పెంటపాడు డీఆర్ గోయంకా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా బంగార్రాజు మాట్లాడుతూ నాడు గ్రాంథిక భాషలో ఉన్న తెలుగును వాడుక భాషలోకి తీసుకొచ్చిన ఘనత రామ్మూర్తికి దక్కుతుందన్నారు. సులభతరమైన తెలుగులో గ్రంథ రచనకు ఆయన ఎంతగానో కృషి చేశారన్నారు. పండితులకే పరిమితమైన సాహిత్య సృష్టి, సృజనాత్మక శక్తి అందరికీ అందుబాటులోకి వచ్చిందన్నారు. అనంతరం విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు అహుతులను అలరించాయి. ప్రిన్సిపల్ శ్రీమన్నారాయణ, తెలుగు విభాగాధిపతి సుంకర గోపాలయ్య, అధ్యాపకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యా సంస్థల్లో 'నెట్ జీరో' కింద మొక్కలు నాటాలి

- **సంక్షేమ వసతి గృహాలను సమీకృత పర్యావరణ ప్రాంగణాలుగా తీర్చిదిద్దాలి : కలెక్టర్ కె. వెట్రిసెల్వి**

**ఏలూరు, ఆగస్టు 29(మనసులో మాట)**





పర్యావరణ పరిరక్షణలో భాగంగా జిల్లాలోని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలల్లో 'నెట్ జీరో' కార్యక్రమం కింద పెద్దఎత్తున మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు.శనివారం స్థానిక కలెక్టరేట్‌లోని గౌతమీ సమావేశ మందిరంలో 'నెట్ జీరో' కార్యక్రమం కింద చేపట్టనున్న మొక్కలు నాటే కార్యక్రమంపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలల ప్రాంగణాలను సమీకృత పర్యావరణ ప్రాంగణాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం సంకల్పించిందన్నారు. 'నెట్ జీరో' కార్యక్రమాన్ని పైలెట్ ప్రాజెక్టుగా అమలు చేసేందుకు జిల్లాలో 51 ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలలను గుర్తించినట్లు తెలిపారు. ఆయా విద్యా సంస్థల ప్రాంగణాల్లో మొత్తం 38,560 మొక్కలు నాటేందుకు లక్ష్యంగా నిర్ణయించామన్నారు. జిల్లాలో హరిత వృద్ధిని వేగవంతం చేసి మరింత పచ్చదనం,ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు.
నిర్దేశించిన ప్రభుత్వ విద్యా సంస్థల ప్రాంగణాల్లో మొక్కలు నాటేందుకు అవసరమైన గుంతలను ముందుగానే సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నిర్ణయించిన గడువులోగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని పూర్తి చేయడంతో పాటు, నాటిన మొక్కల సంరక్షణకు కూడా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో ప్రత్యేకంగా పర్యవేక్షిస్తూ 'నెట్ జీరో' కార్యక్రమం జిల్లాలో పూర్తిస్థాయిలో అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# పోక్సో, సైబర్ నేరాలపై అవగాహన...

- **విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి...**
- **సీఐ దొరరాజు**

**మండపేట (మనసులో మాట) ఆగష్టు 29**




రాయవరం హైస్కూల్‌లో పోక్సో చట్టం, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం వి. శాంతి సునీత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండపేట రూరల్ సీఐ పి. దొరరాజు, రాయవరం ఎస్ఐ డి. సురేష్ బాబు పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా సీఐ దొరరాజు మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తు లక్ష్యాలపై దృష్టి సారించి క్రమశిక్షణతో చదవాలన్నారు. చిన్న వయసులో చెడు స్నేహాలు, డ్రగ్స్, సోషల్ మీడియాకు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. పోక్సో చట్టం, బాలల రక్షణ, సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తులకు వ్యక్తిగత సమాచారం ఇవ్వరాదని సూచించారు. అనుమానాస్పద లింకులు, ఫోన్ కాల్స్, మెసేజ్‌ల పట్ల జాగ్రత్తగా ఉండాలని, ఏదైనా సమస్య వస్తే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు తెలియజేయాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో 112కు కాల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వి. సాయన్న, ఏఎస్ఐ వెంకట రెడ్డి, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# అమ్మ ప్రేమ కమ్మనిది.. నాన్న ప్రేమ చల్లనిది...

- **అన్నాచెల్లెళ్ల ప్రేమ, అపురూపం**

**మండపేట (మనసులో మాట) ఆగష్టు 29**

అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య అనుబంధాన్ని అపూర్వంగా చెబుతూ ఉంటారు. ఈ అనుబంధాన్ని చాటే పండుగ రాఖీ పౌర్ణమి. కపిలేశ్వరపురం మండలం వల్లూరు మండల ప్రాథమిక పాఠశాల ఆవరణలో రాఖీ పండుగ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలోప్రధానోపాధ్యాయులు చిట్టూరి వెంకట శ్రీధర్ మాట్లాడుతూ రాఖీ పౌర్ణమి గురించి వివరించారు.అన్నా చెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ఉండే ఆత్మీయ అనుబంధాన్ని గుర్తు చేసుకునే పవిత్రమైన రోజు రాఖీ పౌర్ణమన్నారు. అక్కలు, చెల్లెళ్లు తమ సోదరులకు రాఖీలను కట్టి తమకు రక్షగా ఉండమని కోరుకుంటారన్నారు. పేద, ధనిక, కుల, మత, వర్ణ వైషమ్యాలు లేకుండా ప్రతి ఒక్కరు ఈ రాఖీ పండుగను జరుపుకోవాలని కోరారు. తమకు రాఖీలు కట్టిన అక్కలు, చెల్లెళ్లకు అన్నదమ్ములు బహుమతులు ఇచ్చి సంతోషపెడతారన్నారుఇలాంటి అందమైన, అనుబంధంతో కూడిన పండుగ రోజున అన్నాచెల్లెళ్ల అనుబంధాలతో సమాజానికి మేలు చేసేలా విద్యార్థులు మసులుకోవలని కోరారు.అనంతరం బాలికలు బాలుర కు రాఖీలు కట్టారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుబ్బారావు. రామ తులసి. కామేశ్వరి .గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# కాకినాడ కలెక్టరేట్‌లో ఆగస్టు 31వ తేదిన వికాస ఆధ్వర్యంలో జాబ్ మేళా

**కాకినాడ (మనసులో మాట) ఆగష్టు 29**

కాకినాడ జిల్లా వికాస అధ్వర్యంలో ఈ నెల 31వ తేదీ సోమవారం వికాస కార్యాలయం, కలెక్టరేట్ కాకినాడలో జాబ్ మేళా కలదని వికాస, ప్రాజెక్ట్ డైరెక్టర్ లచ్చారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో పంజాబ్ నేషనల్ బ్యాంకు మెట్ లైఫ్ కంపెనీలో చీఫ్ ఇన్సురన్స్ మేనేజర్, ఏరియల్ టెక్ ఇన్నోవేషన్ కంపెనీ లో ఆపరేషన్స్ అసిస్టెంట్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్, టెలి కాలర్,ఆఫీస్ అటెండర్ & పీల్డ్ సపోర్ట్ అసిస్టెంట్, రాయల్ ఇన్సురస్సీ బ్రోకింగ్ (ఇండియా) ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ లో ఫైనాన్సియల్ అసోసియేట్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టెలీ కాలర్స్, ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్స్, ఫాక్స్ కాప్ కంపెనీ లో మొబైల్ ఆపరేటర్,ప్రీమియర్ ఎనర్జీస్ కంపెనీ లో టెక్నీషియన్ ఆపరేటర్, హెల్పర్స్,టి.వి.ఎస్ (సుందరం ఫాస్ట్నెర్స్ లిమిటెడ్) కంపెనీ లో టెక్నీషియన్ మరియు డెక్కన్ కెమికల్స్ కంపెనీ లో జి.ఇ.టి, ట్రైనీ (ప్రొడక్షన్), ట్రైనీ (మెకానికల్ మెయింటెన్స్) ఉద్యోగాల కు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారు.
ఈ ఉద్యోగాలకు ఎస్.ఎస్.సి, ఇంటర్,డిగ్రీ, ఐ.టి.ఐ., డిప్లొమా, బి.టెక్, ఎం.బి.ఎ ఉత్తీర్ణులైన 35 సం లోపు అభ్యర్థులు అర్హులు. వీరికి నెలకు రూ.12,000 వేల రూపాయలు నుండి రూ. 30,000 వేల రూపాయలు వరకు జీతం ఇన్సెంటివ్స్ భోజనం,వసతి & రవాణా సౌకర్యం ఆయా ఉద్యోగాలను బట్టి ఉంటుంది.ఆసక్తి గల అభ్యర్థులందరూ ఈ నెల 31 వ తేదీ సోమవారం "వికాస కార్యాలయం, కలెక్టరేట్, కాకినాడ" వద్ద ఉదయం 9.00గం లకు సర్టిఫికెట్స్ జెరాక్స్ లతో హాజరు కావలెను. మరిన్ని వివరాలకు 7799376222, www.vikasajobs.com

# డిప్యూటీ స్పీకర్‌ని కలిసిన ఎమ్మెల్యే బండారు

**కొత్తపేట( మనసులో మాట) ఆగస్టు 29**

కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయ ని దర్శించుకునేందుకు వచ్చిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురాం కృష్ణంరాజును స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మర్యాదపూర్వకంగా కలసి సాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షుడు చిలువూరి సతీష్‌రాజు, మాజీ ఎంపీపీ పిఎస్ రాజు, సీనియర్ నాయకుడు బాలరాజు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





# వైభవంగా విజయదుర్గ అమ్మవారి యాగశాల ప్రవేశం, గ్రామోత్సవం

**శంఖవరం( మనసులో మాట) ఆగస్టు 29 :**

శంకవరంలోని కృష్ణాలయం వీధిలో నూతనంగా నిర్మించిన శ్రీ సత్య విజయ దుర్గ భవాని ఆలయం ప్రారంభోత్సవంలో భాగంగా అమ్మవారి యాగశాల ప్రవేశం శాస్త్రోక్తంగా, వైభవంగా జరిగింది. దుగ్గు దురు గ్రామ వాస్తవ్యులు బ్రహ్మశ్రీ పూజ్యం నాగేశ్వర శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు మంగళ వాయిద్యాలు, డోలు సన్నాయిల నడుమ అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ఆలయ ధర్మకర్త కారుకొండ శ్రీను శ్రీమతి గంగాభవాని దంపతుల చేతుల మీదుగా ఊరేగింపుగా యాగశాల లోపలికి తీసుకొచ్చారు. అమ్మవారికి అభిషేకాలు, ప్రధాన కలశావాహనం, పలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శనివారం నాగేశ్వర శర్మ ఆధ్వర్యంలో వాస్తు పూజ, వాస్తు హోమం, వాస్తు బలి, దంపతులు చేత సామూహిక కుంకుమార్చనములు జరిపించారు. సాయంత్రం శాంతి హోమం, కళా హోమములు, నీరాజనం మంత్రపుష్పములు జరిపి అమ్మవారిని గ్రామములో గ్రామోత్సవం జరిపి ప్రజలకు కనువిందు చేశారు. ఈ సందర్భంగా కారుకొండ శ్రీను మాట్లాడుతూ 30వ తేదీ ఆదివారం ఉదయం గంటల 10.35 నిమిషాలకు అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం వైభవంగా జరుగుతుందని, ప్రతి ఒక్కరూ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని, అన్న ప్రసాదం స్వీకరించాలని కోరారు.



# విభిన్న ప్రతిభావంతులకు అండగా నిలిచిన పీపుల్స్ వెల్ఫేర్ అసోసియేషన్

**చింతలపూడి( మనసులో మాట) ఆగస్టు 29 :**

చింతలపూడి పట్టణంలోని సివిఏపీయు కార్యాలయంలో పీపుల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ చేతుల మీదుగా విభిన్న ప్రతిభావంతులకు 25 ట్రై సైకిళ్లను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోషన్ కుమార్ మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం, స్వావలంబన కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని అన్నారు. వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించడంలో ఎల్లప్పుడూ ముందుంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, పీపుల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.





# శ్రీనివాస్ హైడ్రోలిఫ్ట్ ప్రాజెక్ట్ దేశానికే గర్వకారణం

- **సినీ నటుడు కృష్ణ భగవాన్**

**పెదపూడి (మనసులో మాట) ఆగస్టు 29**

పెదపూడి మండలం కైకవోలు గ్రామానికి చెందిన పంపన శ్రీనివాస్ నిర్మించిన హైడ్రో లిఫ్ట్ వాటర్ ప్రాజెక్ట్ దేశానికే గర్వ కారణమని ప్రముఖ చలనచిత్ర హాస్య నటులు కృష్ణ భగవాన్ అన్నారు. పెదపూడి మండలం కైకవోలు గ్రామంలో శనివారం పెదపూడి మండల విద్యాశాఖ అధికారులు విశ్వనాథం, సత్యనారాయణ, పాఠశాల హెచ్ఎం గోపాలకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన అభినందన సభలో కృష్ణ భగవాన్ మాట్లాడారు కైకవోలు వంటి గ్రామీణ ప్రాంతం నుండి గిరిజన ప్రాంత రైతుల కోసం చేసిన ప్రాజెక్టుతో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మా ప్రశంసలు పొందటం అభినందనీయమన్నారు. విజయవాడ కేఎల్ యూనివర్సిటీ, నీతి అయోగ్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా 26 మంది నూతన ఆవిష్కర్తలను ఎంపిక చేయటం, వారిలో శ్రీనివాస్ ఉండటం అభినందనీయమని కృష్ణ భగవాన్ కొనియాడారు. పాఠశాల విద్యార్థులు చేసిన వివిధ సైన్స్ ప్రయోగాలను కృష్ణ భగవాన్ పరిశీలించి, విద్యార్థులను అభినందించారు. నూతన ఆవిష్కరణ చేసిన శ్రీనివాస్ ను, సినీ నటుడు కృష్ణ భగవాన్ను కూడా ఉపాధ్యాయులు గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. నూతన హైడ్రో లిఫ్ట్ ప్రాజెక్టు ను శ్రీనివాస రాష్ట్ర ప్రభుత్వానికి కానుకగా కూడా అందించేందుకు ఏర్పాటులు చేపడుతున్నట్లు యూత్ నేత దాట్ల కిరణ్ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# జర్నలిస్ట్ సుబ్రమణ్యం కుటుంబానికి 50 వేలు అందించిన తహాశీల్దార్

**సామర్లకోట (మనసులో మాట) ఆగస్టు 29;**

సామర్లకోటకు చెందిన సీనియర్ జర్నలిస్టు సుబ్రమణ్యం కుటుంబానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పెద్దాపురం ఇన్చార్జ్ దవులూరి దొరబాబు ఇచ్చిన 50వేల సహాయాన్ని సామర్లకోట తహశీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి చేతుల మీదుగా అందించారు. ఇటీవల జర్నలిస్ట్ సుబ్రమణ్యం ఆకస్మికంగా మృతి చెందడంతో నేతలు, జర్నలిస్టులు తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. భీమేశ్వర జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు అడపా వెంకటరావు ఆధ్వర్యంలో సుబ్రహ్మణ్యం సంతాప సభ నిర్వహించారు.

ఈ సందర్భంగా కొందరు నేతలు సహాయాన్ని ప్రకటించారు. ఇందులో భాగంగా పెద్దాపురం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ దొరబాబు అందించిన సహాయాన్ని బాధిత కుటుంబానికి అందించినట్లు వెంకటరావు తెలిపారు. జర్నలిస్టు మిత్రులు, ఇతర నేతలు కూడా తమ తమ సహాయాన్ని తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి ద్వారా అందించాలన్నారు.



# వల్లూరు పాఠశాలలో ఘనంగా భాషా దినోత్సవం..

**మండపేట (మనసులో మాట) ఆగస్టు 29**

తెలుగు భాష గొప్పతనాన్ని ప్రతి విద్యార్థి తెలుసుకోవాలని ప్రధానోపాధ్యాయులు చిట్టూరి వెంకట శ్రీధర్ పేర్కొన్నారు.అమ్మ మాట తియ్యదనం తెలుగులో కనిపిస్తోందన్నారు.కపిలేశ్వర పురం మండలం వల్లూరులోని మండల ప్రజా పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. తెలుగు భాషకు వన్నె తెచ్చిన మహానుభావులు గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా వారి అమూల్యమైన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సంద్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిట్టూరి వెంకట శ్రీధర్ ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# అయినవిల్లి ఆది గణపతి క్షేత్రాన్ని ఆధ్యాత్మిక పర్యాటక క్షేత్రంగా తీర్చిదిద్దుతాం

- **ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ**

**అయినవిల్లి(మనసులో మాట) ఆగస్టు 29:**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, అయినవిల్లి మండలం అయినవిల్లి గ్రామంలో స్వయంభూ గా వెలసిన అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి వారి ఆలయ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం శనివారం వినాయక సదన్‌లో నిర్వహించారు. ఈ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవంలో పి.గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ పాల్గొని మాట్లాడారు. అయినవిల్లి శ్రీ విఘ్నేశ్వర స్వామివారి క్షేత్రం రాష్ట్రంలోనే ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రాలలో ఒకటని, స్వయంభువుగా వెలసిన ఆది గణపతిగా ప్రసిద్ధి చెందిన ఈ క్షేత్రానికి ఎంతో విశిష్టమైన చరిత్ర, ఆధ్యాత్మిక ప్రాధాన్యత ఉందన్నారు. దేశం నలుమూలల నుంచి భక్తులు స్వామివారి దర్శనానికి ఇక్కడ కివస్తున్న నేపథ్యంలో ఆలయ అభివృద్ధితో పాటు భక్తులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.

నూతన చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన విళ్ల సూర్యనారాయణ (సూరయ్య కాపు) నూతన పాలకవర్గ సభ్యులందరికీ ఎమ్మెల్యే హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. పాలకవర్గం సమష్టిగా పనిచేసి భక్తుల సౌకర్యాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఆలయ అభివృద్ధితో పాటు క్షేత్ర పవిత్రతను కాపాడాలని సూచించారు. అయినవిల్లి క్షేత్ర అభివృద్ధికి ప్రత్యేక




చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. భక్తులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య అయిన పార్కింగ్ సమస్యను శాసనసభలో ప్రస్తావించి, దాని పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని చెప్పారు. వినాయక సదన్ అభివృద్ధిలో భాగంగా సుమారు రూ.22 లక్షలతో సీసీ రోడ్డు, రూ.55 లక్షలతో ఏసీ వసతి గదులు, ఉచిత వసతి హాలులో ఏసీ సౌకర్యం, రూ.56 లక్షలతో ప్రాంగణం చుట్టూ కాంక్రీట్ చప్టా, రూ.23 లక్షలతో రంగుల పనులు, రూ.28 లక్షలతో సీసీ డ్రెయిన్ విత్ కవర్ స్లాబ్ వంటి అభివృద్ధి పనులు చేపడుతున్నామని వివరించారు.

భవిష్యత్తులో భక్తుల రాకపోకలకు అనుకూలంగా బైపాస్ రోడ్డు నిర్మాణం, గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని ఆలయాన్ని ఆనుకుని ఉన్న కాలువ గట్టు రహదారి అభివృద్ధి, శిథిలావస్థలో ఉన్న ఇతర ఆలయాల పునరుద్ధరణకు సుమారు రూ.1.65 కోట్లు, ఆధునిక వసతులతో నూతన అన్నప్రసాద భవనం నిర్మాణానికి సుమారు రూ.5.25 కోట్లు వంటి అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. అయినవిల్లి క్షేత్ర భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని భూముల కొనుగోలు, అదనపు వసతి, పార్కింగ్, రహదారులు, పారిశుధ్యం తదితర మౌలిక వసతులను కల్పించే విధంగా సమగ్ర అభివృద్ధి ప్రణాళికతో ముందుకు సాగుతామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ,దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ సహకారం, పాలకవర్గ సమన్వయం, అధికారుల కృషితో అయినవిల్లి ఆది గణపతి క్షేత్రాన్ని రాష్ట్రంలోనే ఒక ఆదర్శ ఆధ్యాత్మిక పర్యాటక క్షేత్రంగా తీర్చిదిద్దేందుకు తన వంతు కృషి నిరంతరం కొనసాగుతుందని ఎమ్మెల్యే గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన ఆలయ చైర్మన్ పాలకవర్గ సభ్యులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామస్థాయి నాయకులు, రాష్ట్ర డైరెక్టర్లు, ఏఎంసీ చైర్మన్, డైరెక్టర్లు, నీటి సంఘాల చైర్మన్లు, డైరెక్టర్లు, వివిధ శాఖల అధికారులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గుర్తుతెలియని రైలు నుంచి జారిపడి యువకుడు మృతి

**ఏలూరు, ఆగస్టు 29(మనసులో మాట)**

రైలు నుంచి జారిపడి 26 ఏళ్ల యువకుడు మృతి చెందిన ఘటన తేలప్రోలు గూడ్స్ యార్డు సమీపంలో చోటుచేసుకుంది. విజయనగరం జిల్లా సింగరాయి గ్రామానికి చెందిన వాసాది స్వామి, కనకారావు కుమారుడు (26) విశాఖపట్నం వెళ్లేందుకు రైలులో ప్రయాణిస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు ప్రాథమిక సమాచారం.

తెల్లవారుజామున గుర్తుతెలియని రైలులో ప్రయాణిస్తున్న స్వామి ప్రమాదవశాత్తు రైలు నుంచి జారిపడినట్లు కీమన్ ఇచ్చిన సమాచారం ఆధారంగా తెలుస్తోంది. తేలప్రోలు గూడ్స్ యార్డు సమీపంలోని రైల్వే స్టేషన్ వద్ద ట్రాక్ పక్కన యువకుడు పడిపోయి ఉండటాన్ని గుర్తించిన కీమన్ విషయాన్ని రైల్వే అధికారులకు తెలియజేశారు. స్టేషన్ మాస్టర్ నుంచి సమాచారం అందడంతో ఏలూరు జీఆర్‌పీ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఏలూరు జీఆర్‌పీ ఎస్‌ఐ వై.కె. దానం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుడి వివరాలను సేకరించి ప్రమాదానికి గల కారణాలపై విచారణ చేస్తున్నారు. మృతదేహాన్ని ఏలూరు ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించారు. మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించి, పోస్టు మార్టం తదితర ప్రక్రియలు నిర్వహించేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు దర్యాప్తు అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది.



# అమ్ముడా పరిధిలోకి జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు

- **మూడు మున్సిపాలిటీలతో విస్తరించిన అమలాపురం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ**

**అమలాపురం ( మనసులోమాట) ఆగస్టు 29:**

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలను అమలాపురం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (అమ్ముడా) పరిధిలోకి తీసుకువస్తూ ప్రభుత్వం జీఓ నంబర్ 203 ద్వారా ఉత్తర్వులు జారీ చేసిందని జాయింట్ కలెక్టర్ నిధియా దేవి అమ్ముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు లు తెలిపారు. దీంతో అమలాపురం, రామచంద్రపురం మున్సిపాలిటీలతో పాటు ముమ్మిడివరం నగర పంచాయతీతో పాటు 19 మండలాల్లోని 272 రెవెన్యూ గ్రామాలు అమ్ముడా పరిధిలోకి వచ్చాయని వారు పేర్కొన్నారు. మొత్తం 1,765.45 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం అమ్ము డా పరిధిలోకి రానుందన్నారు. ఇకపై జిల్లావ్యాప్తంగా లేఅవుట్లు, 300 చదరపు మీటర్లకు మించిన స్థలాల్లో భవన నిర్మాణ అనుమతులు అమ్ముడా ద్వారా మంజూరు చేయనున్నట్లు వివరించారు. అమ్ముడా ఏర్పడిన అనంతరం ఇప్పటివరకు రూ.5.87 కోట్ల ఆదాయం సమకూరగా, వివిధ ఖర్చుల కింద రూ.3.49 కోట్లు వ్యయం చేసి ప్రస్తుతం రూ.2.38 కోట్ల నిధులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఎల్‌ఆర్‌ఎస్ కింద 910 మంది దరఖాస్తు చేసుకోగా, 62 ఐపీఎల్‌పీ లేఅవుట్లకు ఆమోదం, 307 మంది ప్లాట్ల క్రమబద్ధీకరణ పూర్తయిందని, దీని ద్వారా రూ.4.16 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. అన్ని దరఖాస్తులు పూర్తయితే సుమారు రూ.10 కోట్ల వరకు ఆదాయం వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అమ్ముడా పరిధి విస్తరణ కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రులు నారాయణ, అచ్చెన్నాయుడు, వాసంశెట్టి సుభాష్, ఎంపీ హరీష్ బాలయోగి, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధుల సహకారంతో సాధ్యమైందన్నారు.



# తెలుగు కవులతో - నిండు ముత్తయిదువులా మెరిసి మురిసిన వాగ్దేవి

**అమలాపురం(మనసులోమాట )ఆగస్టు 29:**

అమలాపురం లోస్థానిక వడ్డిగూడెంలోని శ్రీ వాగ్దేవి పాఠశాలలో ఆగష్టు 29 వ్యావహారిక భాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి జయంతిని పురస్కరించుకుని, వారం రోజుల ముందు నుంచే పాఠశాల విద్యార్థులకు తెలుగు భాషపట్ల ఆసక్తిని, మక్కువను కలిగించే విధంగా వివిధ రకాల పోటీలను నిర్వహించారు. తెలుగు వైభవాన్ని దశదిశల వ్యాపించేల వినూత్న తరహాలో విద్యార్థులకు పోటీలను నిర్వహించారు. ప్రాచీన, ఆధునిక కవుల వేషధారణతో నిర్వహించిన కవి సమ్మేళనం ఆద్యంతం అందరిని విశేషంగా ఆకట్టుకుంది. కవిత్రయం, అష్టదిగ్గజ కవులు, అభ్యుదయ కవులేగాక కవయిత్రి మొల్ల, తరిగొండ వెంగమాంబ, తిమ్మక్క మొదలు నేటి మహిళా అవధాని బులుసు అపర్ణగారి వరకు, ఏ శతాబ్ద తెలుగు కవులను వదలకుండా వాగ్దేవి ప్రాంగణమంతా కవులతో నిండు ముత్తెదువులా మెరిసి మురుస్తూ శోభిల్లింది. తమ విద్యార్థులు ఆధునిక విద్యలోనే కాక మాతృభాషలో కూడా మణిపూసలేనని మరొకసారి నిరూపించారని పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. శ్రీరామచంద్రమూర్తి తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఇంటగెలిచి రచ్చ గెలవాలనే దానికి నిదర్శనం తమ విద్యార్థులేనని కొనియాడారు. పాఠశాల డైరక్టర్ పరసా భరత్ మాతృభాష దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులను అందజేస్తూ అభినందించారు.



# స్వర్ణాంధ్ర 2047 లక్ష్య సాధనలో పి4, విజన్ యాక్షన్ ప్లాన్ కీలకం

- పేదరిక నిర్మూలనకు పి4ను పకడ్బందీగా అమలు చేయాలి
- విజన్ యాక్షన్ ప్లాన్‌లతో సమగ్ర అభివృద్ధికి కార్యాచరణ ప్రణాళిక ను రూపొందించండి
- అధికారులకు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశాలు



**కాకినాడ (మనసులో మాట) ఆగస్టు 29**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు నేతృత్వంలో స్వర్ణాంధ్ర 2047 విజన్‌లో భాగం గా ప్రారంభించిన విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లు,పి 4 కార్యక్రమాలు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడం లో అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. అమరావతి నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి,కేంద్ర,రాష్ట్ర మంత్రులు,ఎంపీలు,ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు,ప్రత్యేకఅధికారులు, నాలెడ్జ్ పార్ట్‌నర్లు,ఎంపీడీవోలతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో విజన్ యాక్షన్ యూనిట్లు,పి4 కార్యక్రమాల అమలు,పురోగతిపై సమీక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో సమావేశమై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర 2047 విజన్ లో భాగంగా పేదరిక నిర్మూలన ప్రధాన లక్ష్యం గా పి4 కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు.పేదరిక నిర్మూలన తో పాటు ఆర్థిక అసమానతలను తగ్గించి,ప్రతి కుటుంబానికి స్థిరమైన ఆదాయం,ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా పి4 కార్యక్రమాన్ని సమర్థవంతం గా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. సమాజం లోని ఆర్థికంగా సంపన్న వర్గాలను, పేద కుటుం బాలను అనుసంధానం చేసి పేదరిక నిర్మూ లనకు కృషి చేయడం పి 4 ప్రధాన ఉద్దేశమన్నారు. సమాజంలోని ఆర్థికం గా ఉన్నత స్థాయి లో ఉన్నవ్యక్తులు,ఎన్ఆర్ఐ లు, పారిశ్రామికవేత్తలు,కార్పొరేట్ సంస్థలు సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి మార్గ దర్శకులుగా వ్యవహరించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.ఆర్థికంగా వెనుక బడిన పేద కుటుంబాలను గుర్తించి మార్గదర్శకుల ద్వారా దత్తత తీసుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.మార్గదర్శకులు ఆయా కుటుంబాలకు కేవలం ఆర్థిక సహాయం అందించడమే కాకుండా విద్య, నైపుణ్యాభివృద్ధి,ఉపాధి అవకాశాలు వ్యాపార శిక్షణ,కెరీర్ మార్గదర్శ కత్వం వంటి అంశాల్లో సహకరించి,కుటుంబాలు స్వయం సమృద్ధి సాధించే లా చూడాలని తెలిపారు. ప్రభుత్వం ఈ ప్రక్రియలో Facilitatorగా వ్యవహ రిస్తూ డిజిటల్ డ్యాష్ బోర్డ్ ద్వారా కార్యక్రమాల పురో గతిని నిరంతరం పర్యవేక్షి స్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

విజన్ యాక్షన్ ప్లాన్‌లతో సమగ్ర అభివృద్ధి,పి4 కార్యక్రమంతో పాటు స్వర్ణాంధ్ర-2047 లక్ష్యాలను గ్రామ,వార్డు స్థాయి నుంచి సమర్థవంతం గా అమలు చేసేందుకు విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లు కీలకపాత్ర పోషించాలన్నారు.జిల్లా,నియోజకవర్గం, మండలం,సచివాలయ స్థాయిల్లో స్థానిక అవసరాలు,వనరులు, సమస్యలను పరిగణనలోకి తీసుకుని స్పష్టమైన విజన్ డాక్యు మెంట్లు,కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు.

తలసరి ఆదాయం పెంపు,ఉపాధి కల్పన,నైపుణ్యాభివృద్ధి,మౌలిక సదుపాయాల కల్పన,సామాజిక అభివృద్ధి వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.శాఖల మధ్య సమన్వయం,ప్రజల భాగస్వామ్యం,సమర్థవంతమైన పర్యవేక్షణ తో ప్రణాళికలను అమలు చేయాలని సూచించారు. పనితీరు సూచికల ఆధారంగా పర్యవేక్షణవిజన్ యాక్షన్ ప్లాన్‌ల అమలులోకి పెర్ఫార్మెన్స్ ఇండి కేటర్స్ ను నిర్దేశించి,నిర్దిష్ట కాలవ్యవధిలో సాధించాల్సిన లక్ష్యాలను స్పష్టంగా రూపొందించాలన్నారు.

ఆర్థిక, సామాజిక అభివృద్ధికిసంబంధించిన సూచికలను నిరంతరం పర్య వేక్షిస్తూ ,ఆర్థిక అసమానతలను తగ్గించి ప్రజల ఆర్థిక సాధికారత ను పెంచేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.ప్రజా సంతృప్తి స్థాయిని పెంచే విధంగా ప్రభుత్వ కార్య క్రమాల అమలును మరింత సమర్థ వంతంగా నిర్వహించాలని,తద్వారా ప్రభుత్వంపై ప్రజలకు మరింత విశ్వాసం పెంపొందేలా పని చేయాలని సూచించారు.ప్రతి మూడు నెలలకు పి4పై సమీక్ష రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతి మూడు నెలలకు ఒకసారి పి4 కార్యక్రమం, విజన్ యాక్షన్ ప్లాన్‌ల పురోగతిని సమీక్షించనున్న నేపథ్యంలో జిల్లా లో ఆశించిన ఫలితాలు సాధించేలా అధికారులు ముందస్తు కార్యాచరణ తో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.పేదరిక నిర్మూలనకు వేగంగా,శాశ్వతంగా మంచి ఫలితాలు అందించే వినూత్న కార్యక్రమాలు,బెస్ట్ ప్రాక్టీసెస్ కు గుర్తించి అమలు చేయాలని సూచించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అదనంగా పి4 కార్య క్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసి ఆర్థిక అస మానతలను



తగ్గించేందుకు కృషి చేయాలన్నారు.

రైతులు,నిరుద్యోగులు,పేద కుటుంబాలు ,మహిళలు,యువత కు మెరుగైన అవకాశాలు కల్పించడం,అవసరమైన మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం ద్వారా సమగ్ర జిల్లా అభివృద్ధికి విజన్ యాక్షన్ ప్లాన్‌లు దోహద పడేలా రూపొందించాలని తెలిపారు.ఆరోగ్యకరమైన,సంతోషకరమైన సమాజం నిర్మాణానికి ప్రభుత్వ శాఖలతో పాటు ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు,పారిశ్రామిక వేత్తలు,ప్రవాస భారతీయులు తదితరులు సమిష్టిగా భాగ స్వాములు కావాలని జిల్లా కలెక్టర్ పిలుపు నిచ్చారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు తలపెట్టిన పి4 కార్యక్రమం పేదరిక నిర్మూలనలో జిల్లా ఆదర్శంగా నిలిచేలా కాకినాడ జిల్లాలో సమర్థవంతమైన నమూనా ను రూపొందించి అమలుచేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డీఆర్వో డాక్టర్ డి. తిప్పే నాయక్, డీఆర్డీఏ పీడీ జి.శ్రీనివాస రావు, మెప్మా పీడీ పి. శైలజ, సీపీఓ పి. త్రినాథ్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ఏ. రమణా రెడ్డి, స్వర్ణ గ్రామ-స్వర్ణ వార్డు నోడల్ అధికారి జే.వేణుగోపాల్,జిల్లా పరిశ్రమల కేంద్రం ప్రతినిధి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగు భాషా దినోత్సవం వేడుకలు

**రౌతులపూడి(మనసులో మాట)ఆగష్టు29:**

మండలంలోని శ్రీ హర్ష ఇంగ్లీష్ మీడియం స్కూల్లో కవి గిడుగు రామ్మూర్తి జయంతి పురస్కరించుకొని జాతీయ తెలుగు భాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులుఅర్పించారు ఈ సందర్భంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రముఖ కవుల వేషధారణ తో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గాలి కృష్ణ మాట్లాడుతూ నేటి విద్యార్థులకు కవులు యొక్క అవశ్యకత తెలుగు భాష లో ఉన్న మాధుర్యాన్ని విద్యార్థులకు తెలిపారు అనంతరం తెలుగు



ఉపాధ్యాయులను ఘనంగా సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ హర్ష ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రాఫిక్ అంతరాయాల నివారణకు
# పోలీసుల ప్రత్యేక చర్యలు

**గోకవరం, (మనసులో మాట) ఆగస్టు 29 :**

మండల కేంద్రమైన గోకవరంలో నిత్యం ఏర్పడుతున్న ట్రాఫిక్ అంతరాయాలను నివారించేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా గోకవరం ప్రధాన రహదారిపై రోడ్డు పక్కన ఇష్టారాజ్యంగా నిలిపిన వాహనాలను పోలీసులు తొలగించారు. గోకవరం మెయిన్‌రోడ్డు నుంచి ప్రధాన రహదారి వరకు పోలీసులు పర్యవేక్షణ చేపట్టి, రోడ్డు పక్కన వాహనాలను పార్కింగ్ చేయకుండా వాహనదారులకు అవగాహన కల్పించారు. రహదారులపై వాహనాలను ఇష్టారాజ్యంగా నిలిపి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే ఇకపై కేసులు నమోదు చేస్తామని కోరుకొండ సీఐ సత్యనారాయణమూర్తి వాహనదారులను హెచ్చరించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే విధంగా వాహనాలను పార్కింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ స్పష్టం చేశారు. ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు పోలీసులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోకవరం ఎస్ఐ పవన్‌కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# ఏలేశ్వరం మండలంలో నేడు 30 వతేదిన పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ఏలేశ్వరం (మనసులో మాట) ఆగష్టు 29**


ఏలేశ్వరం మండలంలోని 30 వ తేది ఆదివారం ఉదయం 9 గంటలనుండి మధ్యాహ్నం 2 గంటలవరకూ 132 కేవీ ప్రత్తిపాడు విద్యుత్ సబ్ స్టేషన్ మరమ్మతులపని నిమిత్తము ఏలేశ్వరం మున్సిపాలిటీ, సి రాయవరం, రమణయ్యపేట గొంటివనిపాలెం తూర్పు లక్ష్మీపురం, కిమ్మూరు,జె అన్నవరం, పెద్దనాపల్లి, అప్పన్నపాలెం, లింగంపర్తి, బద్రవరం , పేరవరం, గ్రామాలలో విద్యుత్ వినియోగదారులకు, వ్యవసాయ బోర్లకు, ఆక్వా కల్చర్, స్టోన్ క్రషర్,లకు ఈ గ్రామాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుందని విద్యుత్ శాఖ ఉన్నతాధికారుల తెలిపారు. కావున మరమ్మతు పనులకు రైతులు,విద్యుత్ వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ జగ్గంపేట ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బి వీర భద్రరావు కోరారు.

# ఏపీలో పేదలకు సిఎం చంద్రబాబు నాయుడు మరో వరం కొత్తగా 4 లక్షల ఇళ్లు

**అమలాపురం (మనసులోమాట) ఆగస్టు 29:**

ఆంధ్రప్రదేశ్‌లో పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొంటోంది. దీనిలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాలుగు లక్షల ఇల్లు నిర్మాణం కోసం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దీంతో గత ఏడేళ్లగా ఎదురుచూస్తున్న పేదలు సొంత ఇల్లు కల నెరవేరనుంది.కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి పెద్ద సంఖ్యలో గృహ నిర్మాణాలకు అనుమతులు సాధించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 స్కీమ్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో కొత్తగా 4 లక్షల ఇళ్లను మంజూరు చేయడానికి ఢిల్లీ పెద్దలు సానుకూలంగా స్పందించడంతో పేదల యొక్క ఇల్లు నిర్మాణానికి బీజం పడింది. దీనిలో భాగంగా సెప్టెంబరు నెలలో కేంద్రం నుంచి అధికారికంగా ప్రకటన వచ్చే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

ప్రధానమంత్రి ఆవాస్ యోజన పట్టణ పథకం 1.0 కింద గతంలో రాష్ట్రానికి దాదాపు 19 లక్షల ఇళ్లు మంజూరు కాగా వీటిలో 2024 కంటే ముందే మంజూరైనా ఇప్పటికీ ఇళ్లు కట్టనివి 3.71 లక్షలు ఉన్నట్లు కేంద్రం గుర్తించింది. ఇవి కాకుండా మరో 4 లక్షల గృహాల నిర్మాణాలు వివిధ దశల్లో ఉండగా గత వైసీపీ హయాంలో నివాస యోగ్యం కాని ప్రాంతాల్లో కేవలం సెంటున్నర గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలను కేటాయించడంతో లక్షలాది మంది ఇళ్లు కట్టుకోవడానికి ఆసక్తి చూపించలేదు. దీంతో పెండింగ్‌లో ఉన్న



ఇళ్ల నిర్మాణం పూర్తి చేసిన తర్వాతే కొత్తవి కేటాయిస్తామని వైసీపీ హయాం నుంచే కేంద్ర ప్రభుత్వం చెబుతూ వస్తోంది. దీని వలన కూటమి ప్రభుత్వంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ పథకం 2.0 కింద తొలి విడతలో రాష్ట్రానికి కేవలం 77 వేల ఇళ్లు మాత్రమే మంజూరయ్యాయి. కానీ రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో 9 లక్షల మంది వరకు ఇళ్లు లేని పేదలు ఉన్నారు.

వీరికి ఇళ్లు మంజూరు చేయడానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని కేంద్రంతో నిరంతర సంప్రదింపుల ద్వారా కొత్తగా 4 లక్షల గృహాలు కేటాయించేలా ఒప్పించారు . కొత్తగా వచ్చే 4 లక్షలు.. ఇప్పటికే కేటాయించిన 77 వేల గృహాలను జిల్లాల వారీగా లబ్ధి దారులకు కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. వీటితో పాటు వైసీపీ హయాంలో అస్తవ్యస్తంగా వేసిన లేఔట్లను నివాసయోగ్యంగా మార్చడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. గత వైసీపీలో ఇచ్చిన సెంటున్నర ఇళ్ల స్థలాలు స్థానే కూటమి ప్రభుత్వం మూడు సెంట్లు భూమి ఇవ్వడానికి చర్యలు చేపట్టింది. ఇప్పటికే ఇళ్లు కట్టుకోని వారి వివరాలు సేకరించి వారికి ఇల్లు మంజూరు చేయడానికి చర్యలు చేపట్టింది అయితే గ్రామీణ ప్రాంతాల్లో గత రెండేళ్ల నుండి కొత్తగా నిర్మించుకునే ఇల్లు బేస్మెంట్, లింటల్ స్థాభివలు వరకు కొంతమంది నిర్మించుకొని ఉండగా వీరందరికీ కొత్తగా ఇవ్వబోయే ఇల్లు మంజూరులో వారికి అవకాశం కల్పించాలని పలువురు లబ్ధిదారులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# జాతీయ కుష్టు వ్యాధి గ్రస్తుల గుర్తింపు కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థ వంతంగా నిర్వహించాలి

- **జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్**

**కాకినాడ (మనసులో మాట) ఆగస్టు 29**

జిల్లాలో జాతీయ కుష్టు వ్యాధి గ్రస్తులను గుర్తించే ప్రచార కార్యక్రమాన్ని (క్యాంపెయిన్) సమర్థవంతంగా నిర్వహించి, వ్యాధి నియంత్రణ చర్యలను కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ సంబంధిత వైద్య, మున్సిపల్ శాఖల అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సెప్టెంబరు 11 నుండి సెప్టెంబరు 24 వరకు 14 రోజుల పాటు నిర్వ హించనున్న జాతీయ కుష్టు వ్యాధి గ్రస్తుల గుర్తింపు కార్యక్రమ సన్నద్ధతపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ పురుష,మహిళా ఆరోగ్య కార్యకర్తలు, బృందాలుగా ఏర్పడి ప్రతి ఇంటిని జల్లెడ పట్టి సర్వే చేయాలన్నారు. ఏ ఒక్క కేసూ విస్మ రణకు గురికాకుండా 100 శాతం పక్కా గా వివరాలు సేకరించాలన్నారు.వ్యాధి లక్షణాలు ఉన్నట్లు నిర్ధారణ అయితే వెను వెంటనే తగిన వైద్య చికిత్సలు ప్రారంభించాలన్నారు. వ్యాధి బారిన పడిన వారు అంగవై కల్యానికి గురికాకుండా సకాలంలో వైద్య సేవలు అందించడంతో పాటు, అవసరమైన వారికి పునరావాస కార్యక్ర మాలను సమర్థవంతంగా చేపట్టాలన్నారు. వ్యాధి వ్యాప్తి చెందకుండా క్షేత్ర స్థాయిలో ప్రజలకు వ్యాధి లక్షణాలు, నివారణ మార్గాలపై ఈ 14 రోజుల పాటు విస్తృత అవ గాహన కల్పించాలన్నారు. కుష్టు వ్యాధి నిర్మూలన దిశగా వివిధ శాఖలు సమన్వ యంతో పనిచేస్తూ తమ వంతు బాధ్య తలను బలోపేతం చేయాలన్నారు. కాకినాడ జిల్లాలో కుష్టు కేసుల సంఖ్య తగ్గుముఖం పట్టడం పట్ల జాయింట్ కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో జిల్లాను కుష్టు రహితంగా మార్చడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో కమిటీ కోచైర్మన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే. అనిత, మెంబర్ సెక్రటరీ జిల్లా కుష్టు వ్యాధి నియంత్రణ అధికారి డాక్టర్ వలమయ్య ఎంహెచ్ఓ పృథ్వి చరణ్ వివిధ శాఖల కమిటీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.



# కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఏపీ శాసనసభ ఉపాధ్యక్షులు రఘురామకృష్ణంరాజు

**కొత్తపేట మనసులో మాట ఆగస్టు 29**

ఏడు శనివారంల వెంకన్నగా పేరుపొందిన కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి ని ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉపాధ్యక్షులు, ఉండి నియోజకవర్గ శాసన సభ్యులు రఘురామకృష్ణంరాజు దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామి ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. తీర్థప్రసాదాలు , వేదఆశీర్వచనం పొందారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు , డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు రఘురామకృష్ణం రాజుని సత్కరించి, స్వామి చిత్రపటాన్ని, ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా రఘురామకృష్ణంరాజు మాట్లాడుతూ, వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి క్షేత్ర



మహిమ విశేషమైనదని పేర్కొన్నారు. ముఖ్యంగా భక్తులు ఆచరించే "ఏడు వారాలు - ఏడు ప్రదక్షిణాలు" కార్యక్రమం గురించి వివరించి, స్వామి వారి అనుగ్రహంతో అనేక మంది భక్తుల కోరికలు నెరవేరుతున్నాయని తెలిపారు. ఈ క్షేత్రాన్ని మరింత మంది భక్తులు దర్శించి స్వామి కృపను పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాలక మండల సభ్యులు అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# మలికిపురం భాష్యం పాఠశాలలో ఘనంగా తెలుగు బాషా దినోత్సవం

**రాజోలు(మనసులోమాట)ఆగష్టు 29:**

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా మలికిపురం భాష్యం స్కూల్లో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు శనివారం అత్యంత వైభవంగా జరిగాయి. ప్రముఖ భాషావేత్త, వాడుక భాషా ఉద్యమ పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ వి.వెంకటేశ్వర రావు, ఛాప్స్ ప్రిన్సిపాల్ కె.ప్రియసుధ, గిడుగు రామ్మూర్తి పంతులు చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ, మాతృభాష తెలుగును సంరక్షించుకోవడం, రాబోయే తరాలకు అందించడం మనందరి బాధ్యత అని పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగుకు ఎంతో



గుర్తింపు ఉందని, పరభాషలను నేర్చుకున్నా మాతృభాషను విస్మరించకూడదని విద్యార్థులకు హితవు పలికారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు, నాటకాలు, తెలుగు వైభవాన్ని చాటే గేయ ఆలాపనలు వీక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. పాఠశాల స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ, పద్యాల పఠన పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల జోనల్ ఇన్ చార్జి జె. వి. శ్రీనివాస్, ఛాప్స్ ప్రిన్సిపాల్ కె. ప్రియసుధ, ఉపాధ్యయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రజాదర్బార్ తో ప్రజాసమస్యల పరిష్కారం

- ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**జగ్గంపేట (మనసులో మాట)ఆగస్టు 29 :**

ప్రజా సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేందుకు ప్రతి శుక్రవారం ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని నిన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ని కలిసేందుకు మంగళగిరి వెళ్లడంతో శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలిపారు. జగ్గంపేట రావులమ్మ నగర్ లోని క్యాంప్ ఆఫీసులో శనివారం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజలు పెన్షన్లు, హౌసింగ్ లోన్లు, ఇళ్ల స్థలాలు తదితర సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన అయితా బత్తుల అనిల్ కుమార్ కాలేజీ అడ్మిషన్ కోసం రావడంతో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించారు. గండేపల్లి మండలం నీలాద్రి రావు పేట గ్రామానికి చెందిన నక్క బాలకృష్ణ కుమార్తె నక్క పూర్ణ అనుదీప్తికి గుండెకు రంధ్రం కావడంతో ఓపెన్ హార్ట్ సర్జరీకి ఎల్ఓసి 3,92,000 అందించేందుకు, గోకవరం మండలం మల్లవరం గ్రామానికి చెందిన మండపాక రాజులమ్మకు బ్రెయిన్ ట్యూమర్ రావడంతో 3,72,000 ఎల్ ఓ సి అందించేందుకు ముఖ్యమంత్రి కార్యాలయానికి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పంపించడం జరిగింది. కొన్ని సమస్యలపై సంబంధిత అధికారులతో వెంటనే మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. మిగిలిన సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలను నిరంతరం అమలు చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు, పాఠం శెట్టి కొండరాజులు, జనసేన నాయకులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సింగలూరి రామ్ దీపు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం చంద్రబాబును కలిసిన కాకినాడ జిల్లా దివ్యాంగుల విభాగం అధ్యక్షుడు మండపాక అప్పన్న దొర

**జగ్గంపేట (మనసులో మాట)ఆగస్టు 29:**



నవ్యాంధ్ర నిర్మాణ రథసారథి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ని మంగళగిరి లో తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జగ్గంపేట శాసనసభ్యులు, మెట్ట ప్రాంత భగీరథుడు జ్యోతుల నెహ్రూ తో కలిసి కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల (దివ్యాంగుల) విభాగం అధ్యక్షుడు మండపాక అప్పన్న దొర మర్యాద పూర్వకంగా కలుసుకుని ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా మండపాక అప్పన్న దొర మాట్లాడుతూ... ముఖ్యమంత్రి దివ్యాంగుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న ప్రజా నాయకుడని కొనియాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విభిన్న ప్రతిభావంతుల జీవన ప్రమాణాలను పెంచేందుకు వైకల్య శాతాన్ని బట్టి పెన్షన్లను రూ. 6,000, రూ. 10,000 మరియు రూ. 15,000 వరకు పెంచి దివ్యాంగుల కుటుంబాల్లో వెలుగులు నింపారని తెలిపారు. అలీమ్కో సంస్థ సహకారంతో రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన దివ్యాంగులకు ట్రై సైకిళ్లు, చార్జింగ్ (బ్యాటరీ) ట్రై సైకిళ్లు, రెట్రోఫిట్టెడ్ స్కూటీలు, వీల్ చైర్లు, వినికిడి యంత్రాలు (హియరింగ్ ఎయిడ్స్), కృత్రిమ అవయవాలను అందజేస్తూ వారికి ప్రభుత్వం భరోసాగా నిలుస్తోందని పేర్కొన్నారు. విద్య, ఉద్యోగ రంగాల్లో దివ్యాంగులకు సమాన అవకాశాలు కల్పించే దిశగా బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీకి చర్యలు చేపడుతుండటం హర్షణీయమన్నారు. దివ్యాంగులను సమాజంలో ఆత్మగౌరవంతో తలెత్తుకు తిరిగేలా అడుగడుగునా అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి కి, కూటమిప్రభుత్వానికి, ఎమ్మెల్యే రాష్ట్రంలోని దివ్యాంగులంతా ఎల్లప్పుడూ రుణపడి ఉంటారని, జగ్గంపేట నియోజకవర్గం లో దివ్యాంగులకు ఎప్పుడూ అండగా నిలబడుతూ ఉన్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అప్పన్న దొర ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## నేడు వాడపల్లి మంత్రులు రాక

**కొత్తపేట (మనసులో మాట) ఆగస్టు 29**

కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో రూ.6, 25 లక్షలతో నూతనంగా నిర్మించిన వాకుళామాత అన్నదాన పథక భవనాన్ని ప్రారంభోత్సం దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ ఆదివారం ప్రారంభించనున్నట్లు చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు విలేకరులకు తెలిపారు.



## నూజివీడు కోర్టు ఆవరణములో ఉచిత మెడికల్ క్యాంపు

**నూజివీడు(మనసులో మాట) ఆగస్ట్ 29:**

నూజివీడు పట్టణంలోని కోర్టు ఆవరణంలో శనివారం ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. 15 అదనపు జిల్లా జడ్జ్ డి సత్యవతి మాట్లాడుతూ మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో న్యాయవాదులు, న్యాయవాద గుమస్తాలు, కోర్టుల సిబ్బంది, ఉద్యోగులకు ఉచిత



మెడికల్ క్యాంపు నిర్వహించటం ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వ వైద్యులు డాక్టర్ వివేక్, మెడికల్ సిబ్బంది పరీక్షలు నిర్వహించి, మందులు అందించడం అభినందనీయమన్నారు. అందరూ ఆరోగ్యంగా ఉంటేనే విధి నిర్వహణలో ఉత్సాహంగా పాల్గొంటారని అన్నారు. ఇలాంటి అవకాశాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని సూచించారు.

## బీసీలపై ప్రేమ మాటల్లో కాదు.. ఆచరణలో చూపించాలి

- **బీసీ కార్పొరేషన్లలో ఖాళీగా ఉన్న చైర్మన్, డైరెక్టర్ పదవులను వెంటనే భర్తీ చేయాలి**
- **ముమ్మిడివరం నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు పందిరిపల్లి రాజేష్**

**తాళ్లరేవు (మనసులో మాట), ఆగష్టు 29:**

బీసీల అభ్యున్నతి, సామాజిక న్యాయం గురించి పదేపదే మాట్లాడుతున్న కూటమి ప్రభుత్వం.. బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించే విషయంలో మాత్రం ఆచరణలో వెనుకబడిందని ముమ్మిడివరం నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు పందిరిపల్లి రాజేష్ శనివారం ఒక ప్రకటనలో విమర్శించారు. వైయస్సార్సీపి ప్రభుత్వ హయాంలో ఒకేసారి 56 బీసీ కార్పొరేషన్లకు 56 మంది చైర్మన్లను, 1,156 మంది డైరెక్టర్లను నియమించి బీసీలకు ప్రభుత్వ పాలనలో విస్తృతమైన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించారని ఆయన గుర్తు చేశారు. అయితే ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు పూర్తయి మూడో సంవత్సరం నడుస్తున్నా.. 56 బీసీ కార్పొరేషన్లకు గాను కేవలం 40 కార్పొరేషన్లకే చైర్మన్లను నియమించి, ఇంకా 16 కార్పొరేషన్లకు చైర్మన్లను నియమించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. అదేవిధంగా దాదాపు 1,150 మంది డైరెక్టర్ పదవులు ఉండాల్సి ఉండగా ఇప్పటివరకు 500 మందిని కూడా పూర్తిస్థాయిలో నియమించకపోవడం బాధాకరమని తెలిపారు. బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పిస్తామని చెప్పే ప్రభుత్వం.. బీసీ కార్పొరేషన్లను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయకుండా, ఖాళీగా ఉన్న చైర్మన్, డైరెక్టర్ పదవులను భర్తీ చేయకుండా ఎలా బీసీల అభ్యున్నతి సాధిస్తుందని పందిరిపల్లి రాజేష్ ప్రశ్నించారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో బీసీలకు కల్పించిన రాజకీయ ప్రాధాన్యతను గణాంకాలు స్పష్టంగా తెలియజేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న 13 మేయర్ పదవుల్లో 9 పదవులను బీసీలకు అవకాశం కల్పించారని, అంటే దాదాపు 69 శాతం ప్రాతినిధ్యం ఇచ్చారని తెలిపారు. అలాగే రాష్ట్రంలోని 13 జడ్పీ చైర్మన్ పదవుల్లో 6 పదవులను బీసీలకు కల్పించి దాదాపు 46 శాతం ప్రాతినిధ్యం ఇచ్చారని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 636 మండల పరిషత్ అధ్యక్ష పదవుల్లో 239 పదవులను బీసీలకు అవకాశం కల్పించారని, రాష్ట్రంలోని 84 మున్సిపల్ చైర్మన్ పదవుల్లో 44 పదవులను బీసీలకు కల్పించిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానిదని పందిరిపల్లి రాజేష్ పేర్కొన్నారు.



ఈ గణాంకాలను పరిశీలిస్తే గత ప్రభుత్వ హయాంలో బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడంలో తీసుకున్న నిర్ణయాలు ఎంత విస్తృతంగా ఉన్నాయో అర్థమవుతుందన్నారు. బీసీల అభ్యున్నతి అంటే కేవలం మాటలు, ప్రకటనలు కాదని వారికి రాజకీయ ప్రాతినిధ్యం, పదవులు, పాలనలో భాగస్వామ్యం కల్పించడమే నిజమైన సామాజిక న్యాయం అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఇప్పటికైనా బీసీ కార్పొరేషన్లకు మిగిలిన చైర్మన్లను, డైరెక్టర్లను పూర్తిస్థాయిలో నియమించి బీసీలకు న్యాయం చేయాలని పందిరిపల్లి రాజేష్ డిమాండ్ చేశారు. బీసీలకు ఇచ్చిన హామీలను కేవలం ప్రచారానికి పరిమితం చేయకుండా ఆచరణలోకి తీసుకురావాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

మనసులో మాట

# తెలుగు భాషను పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత

• ఒమ్మి రఘురామ్

జగ్గంపేట (మనసులో మాట) ఆగస్టు 29:




తెలుగు భాషను కేవలం మాట్లాడే భాషగా కాకుండా మన సంస్కృతి, సంప్రదాయం, చరిత్ర, ఆత్మగౌరవానికి ప్రతీకగా భావించి ప్రతి ఒక్కరూ తెలుగు భాషను ప్రేమించి, పరిరక్షించాలని శ్రీ స్వామి వివేకానంద విద్యాసంస్థల అధినేత ఒమ్మి రఘురామ్ పిలుపునిచ్చారు. మాతృభాషను గౌరవిస్తూ ఇతర భాషలను కూడా నేర్చుకోవాలని, ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా మన తెలుగు భాష, సంస్కృతిని గర్వంగా చాటాలని ఆయన విద్యార్థులకు సూచించారు. శ్రీ స్వామి వివేకానంద విద్యాసంస్థల్లో శనివారం తెలుగు విభాగం ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా. ఒమ్మి రఘురామ్ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా డా. ఒమ్మి రఘురామ్ మాట్లాడుతూ, తెలుగు భాష ప్రజల హృదయాలకు దగ్గరగా ఉండేలా, సులభమైన వ్యావహారిక భాషను ప్రజల్లోకి తీసుకువచ్చేందుకు గిడుగు వెంకట రామమూర్తి పంతులు గారు చేసిన కృషి చిరస్మరణీయమనిఅన్నారు.తెలుగు భాష అభివృద్ధికి ఆయన చేసిన సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఎన్ని భాషలు నేర్చుకున్నా మాతృభాషను మర్చిపోకూడదు. ఇతర భాషలు మనకు జ్ఞానాన్ని అందిస్తే, మాతృభాష మనకు మన మూలాలను, సంస్కృతిని, భావాలను అందిస్తుందిఅని రఘురామ్ అన్నారు.విద్యార్థులు చిన్ననాటి నుంచే తెలుగు భాషపై ఆసక్తిని పెంచుకోవాలని, తెలుగు పుస్తకాలు చదవడం, తెలుగు పద్యాలు, కథలు, సామెతలు, జానపద గేయాలను తెలుసుకోవడం ద్వారా భాషపై పట్టు సాధించాలని ఆయన సూచించారు.విద్యార్థుల ఆకట్టుకునే ప్రదర్శనలు తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా విద్యార్థులు తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతి, సంప్రదాయాలకు సంబంధించిన పలు ప్రదర్శనలు నిర్వహించారు. తెలుగు పద్యాలు, కథలు, సామెతలు, నాటికలు, ప్రసంగాలు తదితర కార్యక్రమాలతో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. విద్యార్థుల ప్రదర్శనలు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, అతిథులను విశేషంగా ఆకట్టుకున్నాయి.అనంతరం గిడుగు వెంకట రామమూర్తి పంతులు గారి చిత్రపటానికి డా. ఒమ్మి రఘురామ్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తెలుగు విభాగం సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# మిషన్ వాత్సల్య లబ్ధిదారులకు దీర్ఘకారక వ్యాధిగ్రస్తులకు అన్ని సదుపాయాలు కల్పించండి.



కాకినాడ (మనసులో మాట) ఆగస్టు 29

జిల్లా మహిళ అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సిహెచ్ లక్ష్మి ఆదేశాల మేరకు కాకినాడ అర్బన్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో ఇంచార్జి సిడిపిఓ జి. ఉష అధ్యక్షతన స్పాన్సర్షిప్ లబ్ధిదారులతో ముఖాముఖి సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా బాలల పరిరక్షణ అధికారి సిహెచ్ వెంకట్రావు విచ్చేసిన సిహెచ్ వెంకట్రావు ఈ సమావేశంలో స్పాన్సర్షిప్ లబ్ధిదారులతో మాట్లాడుతూ మిషన్ వాత్సల్య పథకం ద్వారా అనాధ పాక్షిక అనాధ దీర్ఘకాలిక వ్యాధి హెచ్ఐవి కోవిడ్ బాధిత కుటుంబాలలో గల 18 సంవత్సరాల లోపు పిల్లలకు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్న సుమారు 74 కుటుంబాల లబ్ధిదారులతో ముఖాముఖి సమావేశం ద్వారా పిల్లల విద్య వైద్య సదుపాయాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రస్తుత వారి స్థితిగతులను ఈ పథకం ద్వారా వచ్చినటువంటి అమౌంట్ను విద్య వైద్య సదుపాయాల రీత్యా వినియోగించు కోవాలని తెలియ జేశారు.అనంతరం ఐసిడిఎస్ సిడిపిఓ జి. ఉష మాట్లాడుతూ కాకినాడ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలో ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నటువంటి 74 కుటుంబాలు ఈ పథకం ద్వారా ప్రతినెల 4 వేల రూపాయలు లబ్ధి పొందుతున్నారని పేర్కొన్నారు ఈ సందర్భంగా లబ్ధిదారులలో లబ్ధిదారులకు సంరక్షకులుగా ఉన్న వ్యక్తులు పిల్లల యొక్క క్షేమ సమాచారాలు చూసుకోవాలని తమ సొంత బిడ్డలుగా వారికి సరైన విద్య సమయానికి వైద్యం అందించే బాధ్యత తీసుకోవాలని తెలిపారు.కాకినాడ జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ నెంబర్ పి. వెంకట్రావు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్నటువంటి లబ్ధి ఏ విధంగా పొందుతున్నారు అని లబ్ధిదారులను అడిగి తెలుసుకోగా వారు ఈ పథకం ద్వారా వచ్చిన అమౌంట్ ను పిల్లలు యొక్క విద్యకి అత్యవసర సమయంలో వారి వైద్యానికి వినియోగిస్తున్నామని ఈ పథకం వారికి అందడం ఎంత గానోఉపయోగ పడుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం ప్రొటెక్షన్ ఆఫీసర్ కె. శ్రీనివాస్ జె.విజయ సోషల్ వర్కర్ చిన్నబాబు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది, చైల్డ్ ఫండ్ సిబ్బంది మరియు లబ్ధిదారులు వారి సంరక్షకులు పాల్గొన్నారు

# విద్యార్థి దశలో చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

నూజివీడు(మనసులో మాట) ఆగస్ట్ 29:

నూజివీడు పట్టణంలోని ప్రభుత్వ ఐటిఐ కళాశాల ఆవరణములో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. నూజివీడు ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ ఓ అనూష మాట్లాడుతూ విద్యార్థి దశలో చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. వ్యసనాలకు బానిస కాకుండా చదువుపై శ్రద్ధ వహించి తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తేవాలన్నారు. మోటార్ వెహికల్, విద్యాహక్కు, బాల్యవివాహాల నిరోధ చట్టం లను తెలుసుకోవాలన్నారు. సమాజంలోని రుగ్మతులను విద్యార్థులు తరిమికొట్టాలన్నారు. నూజివీడు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇందుపల్లి సత్య ప్రకాష్, న్యాయవాదులు గోపీనాథ్, నరేష్, కళాశాల ప్రిన్సిపల్ పి రజిత, ట్రైనింగ్ ఆఫీసర్ జె బి కె శేషగిరిరావు, కళాశాల అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.




# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి మరొకరికి తీవ్ర గాయాలు.





గండేపల్లి (మనసులో మాట) ఆగస్టు 29:

గండేపల్లి మండలం మురారి గ్రామం వద్ద శనివారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. అనకాపల్లి జిల్లా మాడుగుల మండలం కాగిత గ్రామానికి చెందిన రబ్బా ప్రసాద్ (22) తన అన్నయ్యతో కలిసి బుల్లెట్ పై వాడపల్లి వెంకన్నబాబు ఆలయానికి వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మురారి గ్రామంలోని బ్యాంక్ ఆఫ్ బరోడా సమీపంలో జాతీయ రహదారిపై ముందు వెళ్తున్న లోడ్ టిప్పర్ లారీని వేడమవైపు నుండి తప్పించే క్రమంలో లారీ కి హ్యాండల్ తగిలి బుల్లెట్ అదుపు తప్పి రోడ్డుపై పడిపోయింది. దీంతో వస్తున్న లారీ ప్రసాద్ పై దూసుకెళ్లడంతో తీవ్రంగా గాయపడి అక్కడక్కడ మృతి చెందాడు. అన్నయ్య నవీన్ చెయ్యి నుజ్జు నుజ్జు అయింది ,సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రుడిని ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే ప్రసాద్ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు ఎస్సై వై.వి. శివ నాగబాబు తెలిపారు. ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గుడికి వెళ్లి వస్తానని చెప్పి.. ఇక తిరిగిరాని లోకాలకు వెళ్లాడంటూ కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపించారు. ప్రసాద్ మృతితో కాగిత గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.



# శివకోటి పాఠశాలలో నేషనల్ స్పోర్ట్స్ డే



రాజోలు(మనసులోమాట) ఆగస్టు 29:

నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు మండలం శివకోడు పాఠశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మనసులో మాట

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**కాకినాడ (మనసులో మాట) ఆగష్టు 29**



జిల్లా నడకుదురు తులసి నగర్ నందు శనివారం పర్యావరణ పరిరక్షణలో భాగంగా అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ పద్మారావు ఎల్ ఎమ్ ఎఫ్ క్లబ్ ట్రెజరర్ ఆలయన్స్ కొమ్మన తాతారావు అధ్యక్షతన నడ కూతురు తులసి నగర్ నందు మొక్కలు నాటే కార్యక్రమాన్ని మన జిల్లా గవర్నర్ కె వి వి సత్యనారాయణ తులసి నగర్ నందు పర్యావరణ పరిరక్షణలో భాగంగా జిల్లా మొత్తం వేల సంఖ్యలో మొక్కలు నాటాలనే కార్యక్రమం తలపెట్టారు.అందులో భాగంగా సుమారు 200 మొక్కలు తులసి నగర్ లో గవర్నర్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా అలయన్స్ గవర్నర్ కె వి వి సత్యనారాయణ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ ఆలయం వనం శ్రీనివాసరావు క్లబ్ ట్రెజరర్ కే తాతారావు అలాగే క్లబ్ మెంబర్స్ తులసి నగర్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించటం జరిగింది.

## క్వాంటమ్ కంప్యూటింగ్ మరియు ఏజెంటిక్ ఎఐ అనే అంశంపై మూడు రోజుల వర్క్ షాప్ నిర్వహణ



**గండేపల్లి (మనసులో మాట) ఆగస్టు 29:**

గండేపల్లి మండలం సూరంపాలెం ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల సి ఎస్ ఇ (డి ఎస్) విభాగం వారు తమ ద్వితీయ మరియు తృతీయ సంవత్సరం విద్యార్థిని, విద్యార్థులకు బ్రెయినో విజన్ వారి ఆధ్వర్యంలో మూడు రోజులు వరకు "ఎమర్జింగ్ టెక్నాలజీస్ ఫర్ ఇంటిలిజెంట్ డేటా ఆటోమేషన్" అనే అంశము పై మూడు రోజుల పాటు వర్క్ షాప్ నిర్వహిచానుని కళాశాల చైర్మన్ పరుచూరి కృష్ణారావు తెలియచేసారు.

ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ, తమ కళాశాల ఇటువంటి ఆధునిక టెక్నాలజీల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం ద్వారా వారిని భవిష్యత్తు అవసరాలకు ఉపయోగపడే మంచి ఇంజనీర్లుగా తయారుచేస్తోందని పేర్కొన్నారు.అనంతరం బ్రెయినో విజన్ సొల్యూషన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్ వారు మాట్లాడుతూ, క్వాంటంమ్ కంప్యూటింగ్ అనేది సాధరణ కంప్యూటర్ల కంటే ఎన్నో రెట్లు వేగంగా ప్రోసెస్ చేస్తుందని పేర్కొంటూ, వాటి ఉపయోగాలను వివరించారు. భవిష్యత్తులో బ్యాంకింగ్, సెక్యూరిటి, వాతావరణ మార్పుల అంచనా, అర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ లో ఇది విప్లవాత్మక మార్పులు తీసుకువస్తుంది. ఎజెంటిక్ ఎఐ అనేది మనిషిల" అలోచించి సొంతముగా నిర్ణయాలు తీసుకోని పనులను అటోమెటిక్ గా చేసే తెలివైన ఎఐ ఎజెంట్ దీనిద్వారా పరిశ్రమలలో డేటా ఆటోమేషన్ అనేది కస్టమర్ సర్వీసులో ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు.ఈ కార్యక్రమం లో సి. ఎస్. ఇ. (డి ఎస్) విభాగాధిపతి శ్రీ ఎమ్ వి రాజేష్ మాట్లాడుతూ, ఇటువంటి వర్క్ షాప్ నిర్వహించుకునే అవకాశం కలిపించిన ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల వారికి తమ కృతజ్ఞతలు తెలియజేస్తూ, రిసోర్స్ పర్సన్కి తమ అభినందనలు తెలియచేసారు. ఈ కార్యక్రమానికి ఫ్యాకల్టి కో అర్డినేటర్ గా శ్రీజాను నాయక్ వ్యవహరించారు.ఈ కార్యక్రమం లో కళాశాల డైరెక్టర్ మానేజ్మెంట్ ఎం.వి.హరనాధబాబు, వైస్ ప్రెసిడెంట్ ఎం.సతీష్, డైరక్టర్అకడమిక్స్ డా|| కె.సత్యనారాయణ, ప్రిన్సిపాల్ డా|| జి.నరేష్, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్లు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నాగులాపల్లి గ్రామంలో సమస్యలు పరిష్కరించాలని ధర్నా.......

- పంచాయితీ కార్యదర్శి అందుబాటులో లేకపోవడం పై ఆగ్రహం.....
- త్రాగటానికి గుక్కడి నీరు లేకపోవడంపై మహిళల ఆగ్రహం.....
- అధ్వానంగా పారిశుధ్యం....
- చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు చెల్లించకుండా కాలయాపనపై గ్రామస్తుల నిరసన



**యు. కొత్తపల్లి, (మనసులో మాట ) ఆగష్టు 29,**

కాకినాడ జిల్లా, పిఠాపురం నియోజకవర్గం,యు. కొత్తపల్లి మండలం నాగులాపల్లి గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు శనివారం పంచాయతీ కార్యాలయం వద్ద మోకాళ్ళ మీద నిలబడి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ వడిశెట్టి గౌరీ రాజేశ్వరి మాట్లాడుతూ గత ఐదు నెలలుగా గ్రామంలో తాగునీటి సమస్య చాలా విపరీతంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా పారిశుధ్యం కూడా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉండడం ద్వారా డ్రైనేజీలు దుర్వాసన వెదజల్లుతూ పురుగులు ఇళ్లలోకి రావడం వల్ల ఉండలేకపోతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నా రన్నారు. వీధిలైట్లు కూడా చాలా చోట్ల వెలగక పోవడంతో గ్రామం అంధకారంలో చిక్కు కొంద న్నారు. ఇప్పటికీ తానే సర్పంచ్ అనుకొని ప్రజలు ఇంటికి వచ్చి త్రాగునీటి సమస్య కోసం పారిశుధ్య సమస్య కోసం తనకు చెప్పడం జరుగుతుందన్నారు. సమస్యలను పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శి లక్ష్మీదేవికి ఎన్నిసార్లు చెప్పినా కూడా పట్టించుకోవడంలేదన్నారు. వైఎస్ఆర్సిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు వడిశెట్టి నారాయణరెడ్డి మాట్లాడుతూ డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ నియోజకవర్గం లో నాగులాపల్లి గ్రామమే కాకుండా చాలా గ్రామాలలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ప్రజల సమస్యలను చెప్పుకోవడానికి పవన్ కళ్యాణ్ నియోజకవర్గంలో అందుబాటులో లేకపోవడంతో రాజకీయ అనిచ్చితిని అవకాశవాదంగా చేసుకొని కొంతమంది అధికారులు అందిన కాడికి దోచుకుంటూ అవినీతికి పాల్పడుతున్నారన్నారు. ప్రజలకు కనీస అవసరమైన త్రాగు నీరు కూడా అందించలేని పరిస్థితిలో అధికారులు ఉన్నారన్నారు. నాగులాపల్లి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మీదేవి ప్రైవేటు యువకుడిని తన ఆఫీసు రూములో కూర్చోబెట్టుకొని ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. పలు రకాల సమస్యలపై పంచాయతీ కార్యాలయానికి వచ్చే మహిళల పట్ల సదరు యువకుడు అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న సదరు పంచాయతీ కార్యదర్శి పట్టించుకోవడంలేదన్నారు. అదేవిధంగా నాగులాపల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనులు చేసి ఎం బుక్కులు రికార్డ్ అయిన కాంట్రాక్టర్లకు పంచాయతీలో సరిపడా నిధులు అందుబాటులో ఉన్న బిల్లులు చెల్లించకుండా నెలల తరబడి కాలయాపన చేస్తున్నా రన్నారు. ఎప్పుడు అడిగినా రెండు రోజుల్లో పెట్టేస్తామని చెప్పడం తప్ప పెట్టకుండా ఆఫీసు చుట్టూ తిప్పించుకోవడం చాలా దారుణ మన్నారు. పంచాయతీ కార్యదర్శి లక్ష్మి దేవి వారంలో రెండు మూడు రోజులు మాత్రమే విధులకు హాజరవుతూ పంచాయతీ కార్యాలయంలో ఒక గంట లేదా రెండు గంటలు మాత్రమే అందుబాటులో ఉండి వెళ్లిపోవడం, తర్వాత ఎవరు ఎంత అర్జెంటు పనిమీద ఫోన్ చేసిన కనీసం ఫోన్ కూడా ఎత్తకుండా ప్రజల పట్ల చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. పంచాయతీ కార్యదర్శి గా లక్ష్మీదేవి నాగులాపల్లి గ్రామం వచ్చిన తర్వాత ఆఫీసులో ఉండడం తప్ప ఒక్కసారి కూడా గ్రామంలోకి వెళ్లి ఎక్కడ సమస్యలు ఉన్నాయో కనీసం చూసిన దాఖలాలు ఇప్పటి వరకు లేవన్నారు. పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యం వల్లనే నాగులాపల్లి గ్రామం త్రాగునీటి సమస్య, పారిశుధ్య సమస్య, వీధిలైట్ల సమస్య, కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడం వల్ల పంచాయతీలో నిధులు ఉన్న అభివృద్ధి పనులు జరగకపోవడం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ విషయంలో జోక్యం చేసుకొని పంచాయతీ కార్యదర్శి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా, తాగునీరు, పారిశుధ్యం, వీధిలైట్ల సమస్య పరిష్కరించే విధంగా, అదేవిధంగా అభివృద్ధి పనులు చేసిన కాంట్రాక్టర్లకు వెంటనే బిల్లులు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. మండల స్థాయి అధికారులు మంగళవారం లోపు సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం వల్ల తమ ఆందోళనను విరమిస్తున్నామని తమ గ్రామ సమస్యలు పరిష్కరించకపోయిన, నెలల తరబడి పెండింగ్లో పెట్టిన కాంట్రాక్టర్లు బిల్లులు చెల్లించకపోయినా ఎంపీడీవో కార్యాలయం వద్ద లేదా కలెక్టరేట్ వద్ద సుమారు 1000 మందితో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. అదేవిధంగా కాంట్రాక్టర్ సుబ్బిరెడ్డి మాట్లాడుతూ 20 లక్షల రూపాయల అప్పులు తెచ్చి అభివృద్ధి పనులు చేసి నెలలు గడుస్తున్న వడ్డీలు కట్టలేక అప్పులు తీర్చలేక అధికారులు చుట్టూ తిరగలేక తీవ్ర మానసిక క్షోభ కు గురవుతున్నామన్నారు. బిల్లుల కోసం అధికారులను అడిగితే భారీ లంచాలు డిమాండ్ చేస్తున్నా రన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైఎస్ఆర్సిపి ఆర్.టి.ఐ వింగ్ జనరల్ సెక్రటరీ, మాజీ వైఎస్ సర్పంచ్ గురాల చిరంజీవి కుమార్, రాష్ట్ర వైఎస్ఆర్సిపి టీచర్స్ ఫెడరేషన్ జనరల్ సెక్రటరీ వడిసెట్టి రామకృష్ణారెడ్డి, జిల్లా వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా విభాగం జనరల్ సెక్రెటరీ నీహాల్ రెడ్డి, గ్రామ వైఎస్ఆర్సిపి అధ్యక్షులు అబ్బిరెడ్డి సుబ్బిరెడ్డి, వైఎస్ఆర్సిపి గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు దడాల అప్పారావు, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కూనిశెట్టి నీలారెడ్డి, అబ్బిరెడ్డి రామచంద్రారెడ్డి, గుర్రాల కళ్యాణ్ రెడ్డి, మాజీ పంచాయతీ పాలకవర్గ సభ్యులు పెనుమల్లు పార్వతి, గుర్రాల నాగమణి, వైఎస్ఆర్సిపి బీసీ సెల్ నాయకులు గింజాల రామకృష్ణ, మండల వైఎస్ఆర్సిపి బీసీ సెల్ నాయకులు గుర్రాల ఏసేపు, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎస్ ఐ ఆర్ పై ప్రత్యేక సమావేశం

**నూజివీడు(మనసులో మాట) ఆగస్టు 29:**

నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) పై శనివారం సాయంత్రం సమావేశ నిర్వహించారు. సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న మాట్లాడుతూ రేపు అన్ని పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద బిఎల్ఓ లు అందుబాటులో ఉంటారన్నారు. కేంద్రాల వద్ద ప్రదర్శిస్తున్న జాబితాలో ఓటర్లు తమ వివరాలను సరి పోల్చుకోవచ్చన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావచ్చును అన్నారు. కొత్తగా ఓటరుగా నమోదు కావాలంటే ఫారం 6 నమోదు చేయాలని, అందుకు



ఈనెల 30వ తేదీతో గడువు ముగుస్తుందని తెలిపారు.

# అష్టదిగ్గజాల వేషధారణలో ఆకట్టుకున్న విద్యార్థులు



- శ్రీ చైతన్య స్కూల్లో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

తాళ్లరేవు (మనసులో మాట) ఆగష్టు 29:

తెలుగు బాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని సుంకరపాలెం శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన భువనవిజయం కార్యక్రమంలో అష్టదిగ్గజాలు ఆకట్టుకున్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ డివివి విజయలక్ష్మి ఆధ్వర్యంలో తెలుగు బాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు శ్రీకృష్ణదేవరాయుల ఆస్థానంలోని అష్టదిగ్గజాలు నన్నయ, తిక్కన, ఎర్రనతోపాటు ఆధునిక కవులు సి.నారాయణరెడ్డి, దాశరథి, గుర్రం జాషువా తదితర వేషధారణలతో ఆకట్టుకున్నారు. తెలుగు బాష ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డీన్ టి.వెంకటరత్నం, సీబ్యాచ్ ఇంఛార్జ్ ఎం.శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ వైద్యుల చే ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు

కాకినాడ (మనసులో మాట) ఆగష్టు 29



స్థానిక జిల్లా క్రీడా మైదానంలో ఉన్న మేజర్ ధ్యాన్‌చంద్ విగ్రహానికి కాకినాడ కి చెందిన క్రికెట్ క్రీడాకారులు డా. బొండ సూర్య రావు, షటిల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులు డా అడ్డాల సత్యనారాయణ ఆధ్వర్యాన జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించు కుని ధ్యాన్‌చంద్ విగ్రహానికి

**పూలమాలలు వేసి నివాళులర్పించారు .**

ఈ సందర్భంగా డా. బొండ సూర్య రావు మాట్లాడుతూ భారతదేశంలో ప్రతి సంవత్సరం ఆగస్టు 29న జాతీయ క్రీడా దినోత్సవాన్ని (రాష్ట్రీయ ఖేల్ దివస్) ఘనంగా జరుపుకుంటారని , భారత హాకీ దిగ్గజం, హాకీ మాంత్రికుడు అని పిలవబడే మేజర్ ధ్యాన్‌చంద్ జన్మదినం (ఆగస్టు 29, 1905) సందర్భంగా ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తారని, భారత ప్రభుత్వం 2012లో ఆగస్టు 29ని అధికారికంగా జాతీయ క్రీడా దినోత్సవం గా ప్రకటించారని ధ్యాన్‌చంద్ నేతృత్వంలో భారతదేశం 1928 (ఆమ్‌స్టర్‌డామ్), 1932 (లాస్ ఏంజిల్స్), 1936 (బెర్లిన్) ఒలింపిక్స్ క్రీడలలో దేశానికి వరుసగా మూడు స్వర్ణ (గోల్డ్) పతకాలను అందించిందని తెలిపారు. డా.అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ ఈ రోజున ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అత్యుత్తమ క్రీడాకారులు, శిక్షకులకు దేశ అత్యున్నత క్రీడా పురస్కారాలయిన మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్ రత్న అవార్డు, అర్జున అవార్డు,ద్రోణాచార్య అవార్డు,ధ్యాన్‌చంద్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డులను అందజేస్తారని తెలిపారు.యువతలో క్రీడల పట్ల ఆసక్తిని పెంచడం శారీరక దృఢత్వం యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడం, 'ఫిట్ ఇండియా మూవ్‌మెంట్' 'ఖేలో ఇండియా' వంటి కార్యక్రమాలను ప్రోత్సహించడం ఈ రోజు యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు

# జిజిహెచ్ లో వైద్య సేవలు మెరుగు పరచాలి

- కలెక్టర్, ఎమ్మెల్యే, ఎంపీ సహా ఆసుపత్రి అభివృద్ధి
- మండలి సభ్యులకు వినతి పత్రాలు సమర్పించిన సిపిఎం
- సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే, ఎంపీలు

కాకినాడ (మనసులో మాట) ఆగష్టు 29

కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో వైద్య సేవలు మెరుగు పరచాలని కోరుతూ సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఎం. ఎన్. హరీంధర ప్రసాద్, సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, కాకినాడ పార్లమెంటు సభ్యుడు తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ లతోపాటు ఆసుపత్రి అభివృద్ధి మండలి సభ్యులందరికీ వినతి పత్రాలు సమర్పించారు.

శనివారం మధ్యాహ్నం కలెక్టరేట్ కోర్టు హాల్లో ఆసుపత్రి అభివృద్ధి మండలి సమావేశం జరుగుతున్న నేపథ్యంలో సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు తో పాటు మలకా వెంకటరమణ, మేడిశెట్టి వెంకటరమణ బృందం 18 అంశాలతో కూడిన సూచనలు , సలహాలను జిల్లా కలెక్టర్ మరియు ఎంపీ, ఎమ్మెల్యే లతోపాటు, వైద్యులు , అధికారులు, ఆసుపత్రి అభివృద్ధి మండలి సభ్యులందరికీ వినత పత్రాలు సమర్పించారు.

ఈ సందర్భంగా పలివెల వీరబాబు మాట్లాడుతూ ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలకు ఆరోగ్య ప్రదా



యినిగాసేవలందిస్తున్నది కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి అని కొనియాడారు. అధికారికంగా 1155 పడకలు గల ఈ ఆస్పత్రిలో ప్రతినిత్యం సుమారు 2000 మంది ఇన్ పేషెంట్లు, 3000 మంది పైగా అవుట్ పేషెంట్లు సేవలు పొందుతున్నారని తెలిపారు. పెరుగుతున్న రోగుల సంఖ్యను గమనించి ఆసుపత్రి పడకల స్థాయిని కనీసం 2500 కైనా పెంచాలన్నారు. ఎఫ్ ఎన్ ఓ, ఎం ఎన్ ఓ తదితర సిబ్బంది సంఖ్యను పెంచాలని, ఆసుపత్రికి సరిపడా వీల్ చైర్స్ , స్ట్రెచర్స్ ఏర్పాటు చేయాలన్నారు. టిబి బ్లాక్ ప్రాంగణంలో నూతన ఓపి బ్లాక్ నిర్మాణం ప్రతిపాదన మరొక సారి పరిశీలించా లన్నారు. ప్రధాన ఆసుపత్రికి దూరంగానే టిబి బ్లాకు ఉండాలని, ఓపి బ్లాక్ ప్రధాన ఆసుపత్రిలోనే ఉండాలన్నారు. రోగుల అటెండెంట్ లకు షెల్టర్లు ఏర్పాటు చేయాలని, తగిన పబ్లిక్ టాయిలెట్లు నిర్మాణం చేయాలని, వేచి ఉండే షెల్టర్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నామన్నారు. శానిటేషన్, సెక్యూరిటీ తదితర థర్డ్ పార్టీ కాంటాక్ట్ వర్కర్స్ కి ప్రతి నెలా 1 వ తేదీన జీతాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని, వారి సమస్యలపై సూపరింటెండెంట్ వారు గాని, అడ్మినిస్ట్రేటర్ వారు గాని సానుకూలంగా స్పందించాలన్నారు. రక్త పరీక్షల రిజిస్ట్రేషన్, శాంపిల్ కలెక్షన్ ఒకే చోట ఉండాలన్నారు. 2021లో తొలగించిన ఔట్సోర్సింగ్ ఉద్యోగులను హైకోర్టు మధ్యంతర ఉత్తర్వుల ప్రకారం విధుల్లోకి తీసుకోవడం వల్ల కొంతవరకు సిబ్బంది కొరతను అధిగమించవచ్చన్నారు. ఆసుపత్రిలో పార్కింగ్ ను క్రమబద్ధీకరించాలని, గుంతలు లేకుండా రోడ్లు నిర్మించాలని కోరుతున్నా మన్నారు. సిటీ స్కాన్ కూడా క్యాజువాలిటీ బ్లాక్ లోనే ఏర్పాటు చేయాలన్నారు.క్యాజువాలిటీని మరింతగా విస్తరించాలని, మధ్యాహ్నం రాత్రి షిఫ్ట్ లలో సీనియర్ వైద్యులు అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు.

కార్డియాలజిస్ట్, నెఫ్రాలజిస్ట్ వైద్యుల నియామకం కొరకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. సిపిఎం బృందం వినతిపత్రం ఇవ్వగానే సిటీ ఎమ్మెల్యే కొండబాబు పరిశీలించి భవిష్యత్తులో ముందుగానే తెలియజేయాలని కోరారు. ఎంపీ ఉదయ శ్రీనివాస్ వినతిపత్రాన్ని అంశాలవారీగా అడిగి తెలుసుకుని సమావేశంలో చర్చిస్తామని నోట్ చేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు వైద్యులు, అధికారులు, హెచ్.డి.ఎస్. సభ్యులు సిపిఎం కృషిని అభినందించారు.

# నన్నయలో తెలుగు భాష, జాతీయ క్రీడా దినోత్సవం

రాజానగరం (మనసులో మాట) ఆగష్టు 29

ఆదికవి నన్నయ యూనివర్సిటీ సెమినార్ హాల్ లో తెలుగు భాష దినోత్సవం జాతీయ క్రీడా దినోత్సవ కార్యక్రమాలను శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ హాజరై గిడుగు వెంకట రామమూర్తి పంతులు, ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఆధునిక తెలుగు భాషానిర్మాతల్లో ముఖ్యుడు, ఉపాధ్యాయుడు, చరిత్ర, శాసన పరిశోధకుడు, వక్త, విద్యావేత్త గిడుగు గిడుగు వెంకట రామమూర్తి పంతులు వ్యవహారిక భాషాభివృద్ధికి చేసిన కృషిని ప్రశంసించారు. అమ్మభాషను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, బాల్యం నుండి భాషపై పట్టు సాధించాలని, తెలుగు భాషా పరిరక్షణలో భాగస్వామ్యం కావాలని సూచించారు. హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ ను స్ఫూర్తిగా తీసుకొని యువత క్రీడల్లో రాణించాలని అన్నారు.ఆరోగ్యవంతమైన జీవనానికి క్రీడలు ఎంతో దోహదపడ తాయని



తెలియ జేశారు. రిజిస్ట్రార్ ఆచార్య కె.వి.స్వామి మాట్లాడుతూ గిడుగు రామ్మూర్తి పంతులు చివరి కాలంలో ఎదుర్కొన్న ఇబ్బందులను గుర్తు చేస్తూ, లక్ష్యం వైపు వెళ్తున్న వారికి ఇబ్బందులు ఎదురవుతాయని వాటిని ధైర్యంగా అధిగమించాలని తెలియజేశారు. యువత క్రీడలపై మక్కువ పెంచుకోవాలని, శారీరక మానసిక ఆరోగ్యానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని తెలియజేశారు. తెలుగుశాఖ అధ్యాపకులు డా. తలారి వాసు మాట్లాడుతూ తెలుగు భాషా దినోత్సవ నేపథ్యాన్ని, గిడుగు రామ్మూర్తి పంతులు కృషిని వివరించారు. అనంతరం వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసి, మెడల్స్ వేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ డి కళ్యాణి, డి. జ్యోతిర్మయి విశ్వవిద్యాలయ అధికారులు, ఎం.పి.ఇ.డి.మరియుతెలుగుఅధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు

# వేదాంత సౌజన్యంతో కిమ్స్ హాస్పిటల్ వారిచే

- ఉచిత మెగా మెడికల్ క్యాంపు

అమలాపురం(మనసులోమాట) ఆగష్టు 29:


ఎస్.యానాం లో "వేదాంత" సంస్థ సౌజన్యం తో "కిమ్స్ ఆయువు భరోసా" కార్యక్రమం లో భాగంగా కిమ్స్ హాస్పిటల్ వైద్యులు ఉచిత మెగా మెడికల్ క్యాంపు శనివారం నిర్వహించారు.

ఈ క్యాంపు లో జనరల్ మెడిసిన్, స్త్రీల వ్యాధుల విభాగము, కంటి వైద్య విభాగము మరియు విభాగముల వైద్యులు రోగులను పరీక్షించి వైద్య సలహాలు ఇచ్చారు. శస్త్ర చికిత్స అవసరమైన రోగులను కిమ్స్ హాస్పిటల్ కు రిఫర్ చేసినట్లు సురేష్ తెలిపారు.

ఈ కార్యక్రమం లో వేదాంత సంస్థ సి.ఎస్.ఆర్. హెడ్ సోమన్ దేవ్, అయితాబత్తుల రాజ శేఖర్ గ్రామస్తులు లంకె భీమ రాజు, చిలుకూరి రాంబాబు , పలుచోల బుజ్జి దంగేటి చిట్టి బాబు తదితరులు పాల్గొన్నారు.



# తెలుగు భాషను పరిరక్షించుకోవడం మనందరి బాధ్యత






• సోములగూడెంలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు

**వి.ఆర్.పురం.(మనసులోమాట) ఆగస్టు 29:**

మన మాతృభాష గొప్పతనాన్ని భావితరాలకు అందించడం, తెలుగు భాషను పరిరక్షించుకోవడం మనందరి బాధ్యత అని సోములగూడెం ప్రధానోపాధ్యాయుడు మురళి మనోహర్ రావు అన్నారు. మండలంలోని సోములగూడెం ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికొన్నత పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగు భాషా దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు మురళి మనోహర్ రావు అధ్యక్షతన హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్, తెలుగు భాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. క్రీడా దినోత్సవంలో భాగంగా విద్యార్థులకు కబడ్డీ, వాలీబాల్, 100 మీటర్ల పరుగు పందేలు నిర్వహించారు. క్రీడల వల్ల క్రమశిక్షణ, ఆరోగ్యం, జట్టు స్ఫూర్తి పెరుగుతాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళి మనోహర్ రావు తెలిపారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అదే విధముగా ఈ పాఠశాల నుండి జాతీయ స్థాయి కుస్తీ పోటీల్లో మూడు సార్లు పాల్గొని మడకం సురేఖ రజతం పతకం, బంధం సరిత రెండు సార్లు పాల్గొని కాంస్యం పతకాన్నీ, బీరబోయిన శ్రావణి ఒక్క సారి పాల్గొనడం జరిగింది. వీరికి పాఠశాల బృందం ప్రత్యేక అభినందిస్తూ వారిని సన్మానించారు. తెలుగు భాషా దినోత్సవంలో భాగంగా తెలుగు భాష గొప్పతనాన్ని వివరిస్తూ విద్యార్థులచే పద్య పఠనం, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. తెలుగును మాతృభాషగా గౌరవించాలని, మాట్లాడాలని, చదవాలని ఉపాధ్యాయులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## న్యాయవాద వృత్తిలో సుదీర్ఘ ప్రయాణం అభినందనీయం

**కాకినాడ (మనసులో మాట) ఆగస్టు 29**




న్యాయవాది గోకుల కృష్ణ తన 50ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానంలో అనేక మైలురాళ్లు దాటుకుని ఒక విజయవంతమైన న్యాయవాదిగా రాణించడం అభినందనీయమని హైకోర్టు మాజీ న్యాయమూర్తి కేసి భాను అన్నారు. న్యాయవాద వృత్తిలో 50 ఏళ్లు పూర్తి చేసుకున్న బొగ్గవరపు గోకుల కృష్ణ గోల్డెన్ జూబ్లీ వేడుకల్లో శనివారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గోకుల కృష్ణ వద్ద పనిచేసిన సీనియర్, జూనియర్ న్యాయవాదుల ఆధ్వర్యంలో కాకినాడ బార్ అసోసియేషన్లో అభినందన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పలువురు జడ్జిలు, న్యాయవాదులు గోకుల కృష్ణని ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా గోకుల కృష్ణ మాట్లాడుతూ తన సుదీర్ఘ ప్రస్థానంలో నాకు సహకరించిన న్యాయవాద మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో మరింతమంది న్యాయవాదులు తీర్చిదిద్ది సమాజానికి అందిస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హైకోర్టు మాజీ న్యాయమూర్తులు బి శేషాశైనా రెడ్డి, కేజీ శంకర్, కాకినాడ జిల్లా జడ్జిలు జి ఆనంద, గోవర్దన్, జి నాగమణి, పి శ్రీదేవి, కాకినాడ బార్ అసోసియేషన్ ఇంచార్జ్ అధ్యక్షుడు పి రామచంద్రరాజు, కార్యదర్శి చెక్కపల్లి చంటి, కమిటీ సభ్యులు, పలువురు సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధికి రూ. లక్షా 116 విరాళం

**అయినవిల్లి(మనసులో మాట) ఆగస్టు 29 :**



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, అయినవిల్లి మండలం అయినవిల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానం అభివృద్ధికి రాజమండ్రి వాస్తవ్యులు మార్ని వెంకట శివ దుర్గాప్రసాద్ (శ్రీ కార్తికేయ లారీ ట్రాన్స్ పోర్ట్) వారు కుటుంబ సమేతంగా అయినవిల్లి, శ్రీ విఘ్నేశ్వర స్వామి వారిని శనివారం దర్శించుకుని స్వామి వారి ఆలయ అభివృద్ధి పనులకు విరాళంగా రూ.1,00,116/ లు సమర్పించినారు. వీరికి ఆలయ ప్రధాన అర్చకులు వేద ఆశీర్వచనం అందజేసి శేష వస్త్రములతో సత్కరించగా. ఆలయ కార్యనిర్వాహణాధికారి స్వామి వారి చిత్రపటం అందజేసినారు. ఈ సందర్భంగా ధర్మకర్తల మండలి చైర్మన్ విళ్ళ సూర్యనారాయణ అభినందనలు తెలియజేశారు.

## స్థానిక ఎన్నికలలో వైసీపీ సత్తా చాటాలి (మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు)



**వి.ఆర్.పురం.(మనసులోమాట) ఆగస్టు 29;**

స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ సత్తా చాటాలని, విఆర్ పురం మండల వైసీపీ మండల సన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు, పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రంపచోడవరం నియోజకవర్గం మాజీ శాసనసభ్యురాలు నియోజకవర్గ కోఆర్డినేటర్ నాగులపల్లి ధనలక్ష్మి ఆదేశానుసారం రేఖపల్లి గ్రామంలో మాజీ మండల కన్వీనర్ పోడియం గోపాల్ అధ్యక్షతన వైస్సార్సీపీ మండల కమిటీ కమిటీ సమావేశంను శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు, మాజీ సర్పంచ్ పిట్టా రామారావు, మాచర్ల గంగయ్యలు మాట్లాడుతూ స్థానిక ఎన్నికలు ఎప్పుడు వచ్చిన వైఎస్ఆర్పి బలపరిచిన అభ్యర్థులు అన్ని స్థానాల్లో గెలుపొంది, ఎంపీపీ జడ్పీటీసీలను కైవసం చేసుకునే దిశగా కార్యకర్తలు అందరు సమిష్టిగా పనిచేయాలని కార్యకర్తలను నాయకులను ఉద్దేశించి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసిందని, నేటికీ ఒక్క కొత్త రేషన్ కార్డు, కొత్త పెన్షన్లు ఇవ్వలేదని, నిరుద్యోగ భృతి లేదని, మహిళలకు ఇస్తానన్న 1500 ఏమయ్యాయని, ఫ్రీ గ్యాస్ లేదని 50 ఏళ్లకే పెన్షన్ అన్నారు కానీ ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. ఈ ప్రాంత పోలవరం నిర్వాసితుల పట్ల ఈ మండలంలో కొంతమంది పాలక పక్ష నాయకులు వ్యవహరిస్తున్న విధానాల పట్ల ప్రజలు తీవ్రమైన వ్యతిరేకతతో ఉన్నారని, రానున్న స్థానిక సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని వారన్నారు. ఈకార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులు, అధికార ప్రతినిధి మండల నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు వివిధ హోదాల్లో ఉన్న నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేర నివారణ, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి





• జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్

**కాకినాడ (మనసులో మాట) ఆగస్టు 29**

జిల్లాలో నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు అధికారులు సిబ్బంది ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా ఎస్పీ జి. బిందుమాధవ్ అన్నారు. ఎస్పీబిందు మాధవ్ ఆధ్వర్యంలో శనివారం కాకినాడ జిల్లా పోలీసు కార్యాలయంలో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా లో నమోదైన వివిధ కేసులపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా పెండింగ్లో ఉన్న కేసుల దర్యాప్తు పురోగతి, దర్యాప్తులో ఎదురవుతున్న సమస్యలు, నిందితుల అరెస్టు, దొంగతనం కేసుల ఛేదన, మహిళలు చిన్నారులపై నేరాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణ తదితర అంశాలపై ఎస్పీ అధికారులతో సమీక్షించారు.

ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి, ఆధారాలను పకడ్బందీగా సేకరించి, నేరస్తులకు చట్టపరంగా శిక్షలు పడే విధంగా దర్యాప్తును వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్లో ఉన్న కేసులను నిర్దేశిత గడువు లోగా పరిష్కరించడంతో పాటు, దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ బాధితుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని పోలీసు అధికారులకు ఎస్పీ సూచించారు.అదేవిధంగా రౌడీషీటర్లు, పాత నేరస్తులు మరియు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

ఈ నేర సమీక్షా సమావేశంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) డాక్టర్ మహంతి కిషోర్ కుమార్, పెద్దాపురం డీఎస్పీ ఎబిజి తిలక్, ఎస్బి డీఎస్పీ కెవివి సత్యనారాయణ, జిల్లాలోని పలువురు సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

# నేత్రదానం ద్వారా అంధుల జీవితాల్లో వెలుగు నింపవచ్చు



- నేత్రదానంపై అవగాహన కల్పించాలి
- జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి

**రాజమహేంద్రవరం (మనసులో మాట) ఆగస్టు 29**

సర్వేంద్రియాణాం నయనం ప్రధానం అని మానవ శరీరంలోని అన్ని అవయవాలు సమర్థవంతంగా పనిచేసినా చూపు ఎంతో కీలకమైనదని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు.

నేత్రదానం ద్వారా చూపు కోల్పోయిన వారి జీవితాల్లో వెలుగు నింపవచ్చని ఆమె తెలిపారు.

జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమం లో భాగంగా జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ నేత్రదాన పక్షోత్స వాలను శనివారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి పోస్టర్ ను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 8వ తేదీ వరకు నేత్రదానంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జాతీయ నేత్రదాన పక్షోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేత్రదానం పట్ల ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి, ప్రతి ఒక్కరిలో నైతిక బాధ్యతగా నేత్రదానంపై అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు.

నేత్రదానాన్ని కుటుంబ సంప్రదాయంగా అలవర్చు కోవాలని మరణానంతరం తమ నేత్రాలను దానం చేసేందుకు ముందుకు రావాలని ఆమె పిలుపు నిచ్చారు. ఒక వ్యక్తి నేత్రదానం చేయడం ద్వారా చూపు లేని ఇద్దరు వ్యక్తులకు చూపును ప్రసాదించే అవకాశం ఉంటుందని తెలిపారు.

నేత్రదానం ప్రాముఖ్యతను ప్రజలకు తెలియ జేసేందుకు పక్షోత్సవాల సందర్భంగా బ్యానర్లు పోస్టర్లు, కరపత్రాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించడం తో పాటు, బహిరంగ ప్రదేశాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ ప్రజలకు నేత్రదానం నేత్ర సంరక్షణపై అవగాహన కల్పించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి పి కోమలి, వైద్య అధికారులు, జిల్లా అంధత్వ నివారణ సంస్థ ప్రతినిధులు, వైద్యులు, ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఎస్సైని అభినందించిన ఎస్పీ



**కోటనందూరు (మనసులో మాట) ఆగస్టు 29**

4 సంవత్సరాల క్రితం మహిళ మిస్సింగ్ కేస్ చేదించిన కాకినాడ జిల్లా, కోటనందూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ టి.రామకృష్ణను జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ప్రశంసా పత్రం అందజేసి సత్కరించారు. విధి నిర్వహణలో ఆయన చూపిన ప్రతిభకు ఈ ప్రశంసా పత్రం తార్కాణం. ప్రశంసా పత్రం అందుకున్న ఎస్సై రామకృష్ణను పెద్దాపురం డి.ఎస్.పి . ఏ బి జి తిలక్, తుని రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చెన్నకేశవరావు పలువురు ఉన్నతాధికారులు అభినందించారు

# గోకవరం రిజర్వేషన్‌పై దళిత నాయకుల అభ్యంతరం

- 1994 పంచాయతీరాజ్ చట్టం ప్రకారం రిజర్వేషన్లు ఖరారు చేయాలి
- రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా పారదర్శకత పాటించాలి : దళిత నాయకులు
- గోకవరం పంచాయతీకి ఈసారి ఎస్సీ లేదా ఓసీ రిజర్వేషన్ ఇవ్వాలి : దళిత నాయకుల డిమాండ్




**గోకవరం, (మనసులో మాట), ఆగస్టు 29 :**

గోకవరం మండలంలోని పంచాయతీలకు రిజర్వేషన్ల ఖరారులో పారదర్శకత పాటించాలని, 1994 పంచాయతీరాజ్ చట్టానికి అనుగుణంగా రిజర్వేషన్లు అమలు చేయాలని దళిత నాయకులు గుల్లా ఏడుకొండలు, అబ్రహం తదితరులు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రమైన గోకవరంలోని స్థానిక ప్రెస్ క్లబ్‌లో దళిత నాయకులు నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా గుల్లా ఏడుకొండలు మాట్లాడుతూ.. గోకవరం పంచాయతీకి వరుసగా రెండుసార్లు ఎస్సీ రిజర్వేషన్ ఎలా అమలు చేసారో అధికారులు స్పష్టత ఇవ్వాలని కోరారు. అదే సమయంలో కృష్ణునిపాలెం పంచాయతీకి ఎస్సీ రిజర్వేషన్ రావాల్సి ఉన్నప్పటికీ అక్కడ ఎందుకు అమలు కాలేదో అధికారులు ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్ అమలు కావాల్సిన పంచాయతీలో కాకుండా మరో పంచాయతీలో అమలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రిజర్వేషన్ల ఖరారులో రొటేషన్ విధానం, జనాభా ప్రాతిపదికన చట్టబద్ధమైన నిబంధనలు పాటించాలని కోరారు. అధికార యంత్రాంగం ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు, ప్రలోభాలకు తలొగ్గకుండా పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు. సంబంధిత సామాజిక వర్గానికి దక్కాల్సిన రిజర్వేషన్‌ను మరోచోట అమలు చేయడం వల్ల ఆ వర్గానికి అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గోకవరం గ్రామంలో దళిత సామాజిక వర్గానికి గణనీయమైన జనాభా ఉన్నప్పటికీ ఇప్పటివరకు తగిన రాజకీయ ప్రాతినిధ్యం లభించలేదని నాయకులు పేర్కొన్నారు. రాజ్యాంగం, చట్టాలు కల్పించిన హక్కులను అధికారులు సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. గతంలో రిజర్వేషన్ల విషయంలో జరిగిన తప్పులు పునరావృతం కాకుండా రాబోయే పంచాయతీ ఎన్నికల్లో నిబంధనల ప్రకారం రిజర్వేషన్లు ఖరారు చేయాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై ఇప్పటికే జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేసినట్లు గుల్లా ఏడుకొండలు తెలిపారు. రిజర్వేషన్ల విషయంలో పారదర్శకత పాటించకపోతే సంబంధిత అధికారులను ప్రశ్నించడంతో పాటు ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. అవసరమైతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని, దళితుల హక్కుల కోసం ఉద్యమాలు చేపట్టేందుకు కూడా వెనుకాడబోమని స్పష్టం చేశారు. రాబోయే పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రిజర్వేషన్ల అంశంపై అధికారులు స్పష్టత ఇవ్వాలని, ఏ పంచాయతీకి ఏ రిజర్వేషన్ వర్తించాలో నిబంధనల ప్రకారం నిర్ణయించి, పూర్తి పారదర్శకతతో ప్రక్రియను నిర్వహించాలని దళిత నాయకులు కోరారు. సమావేశంలో గోకవరం మండలానికి చెందిన పలువురు దళిత నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు

# కామరాజుపేటలో టీడీపీకి మరో ఎదురుదెబ్బ

- సీనియర్ నాయకులు, కార్యకర్తల రాజీనామా

**గోకవరం, (మనసులో మాట), ఆగస్టు 29 :**



తెలుగుదేశం పార్టీకి గోకవరం మండలం కామరాజుపేట గ్రామంలో మరో ఎదురుదెబ్బ తగిలింది. టీడీపీ ఆవిర్భావం నుంచి పార్టీలో కొనసాగుతున్న పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు వరుసగా పార్టీకి రాజీనామాలు చేస్తున్నట్లు తెలిపారు. గతంలో గోకవరం మండల టీడీపీ మాజీ ఉపాధ్యక్షుడు, సీనియర్ నాయకుడు అడపా ఫణీంద్ర కిషోర్ రాజీనామా చేసిన నేపథ్యంలో పలువురు సీనియర్ తెలుగు తమ్ముళ్లు కూడా రాజీనామా బాట పట్టడం చర్చనీయాంశంగా మారింది. కామరాజుపేట గ్రామంలో టీడీపీ ఆవిర్భావం నుంచి పార్టీలో కొనసాగుతూ, పార్టీ సభ్యత్వ కార్యక్రమాల నుంచి నేటి వరకు కార్యకర్తలుగా పనిచేసిన పలువురు తమ రాజీనామాలను ప్రకటించారు. ఈ సందర్భంగా తాము టీడీపీ స్థాపించిన నాటి నుంచి, రూ.10 సభ్యత్వం తీసుకున్నప్పటి నుంచి ఇప్పటి వరకు పార్టీలో కొనసాగామని వారు పేర్కొన్నారు. కామరాజుపేట గ్రామ రెండో వార్డు ఎంపీటీసీగా 300కు పైగా ఓట్ల మెజార్టీతో విజయం సాధించిన నడిమింటి నాగమణి వెంకటరమణ టీడీపీకి రాజీనామా చేశారు. అలాగే సుమారు 25 సంవత్సరాలుగా పార్టీలో కొనసాగుతున్న కామరాజుపేట జడ్పీ పాఠశాల ఛైర్మన్ బూతుకూరి రాధాకృష్ణ కూడా టీడీపీ సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు తెలిపారు. అదేవిధంగా సుదీర్ఘకాలంగా టీడీపీలో కొనసాగుతున్న అడపా సత్తిబాబు, అడపా చంద్రమౌళి, బత్తి శ్రీనివాస్, అడపా శేషగిరి, పిర్ల రాజబాబు, నక్క ఏసుబాబు, అడపా ప్రసాద్, మట్ల కామేశ్వరరావు తదితరులు పార్టీకి రాజీనామా చేసినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా అడపా ఫణీంద్ర కిషోర్‌తో పాటు పలువురు శ్రేయోభిలాషులు, స్నేహితులు పాల్గొన్నారు. కామరాజుపేటలో టీడీపీకి చెందిన సీనియర్ నాయకులు, కార్యకర్తలు వరుసగా రాజీనామాలు చేయడం స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది

# సమస్యల పరిష్కారం కోరుతూ ఉపాధ్యాయుల నిరసన ర్యాలీ

**నూజివీడు(మనసులో మాట) ఆగస్ట్ 29:**

నూజివీడు పట్టణంలో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యు టి ఎఫ్) ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు శనివారం నిరసన ర్యాలీ నిర్వహించారు. యుటిఎఫ్ నేత వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దశాబ్దాలుగా విధులు నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయులకు నేడు కొత్తగా ఎలిజిబిలిటీ టెస్ట్ పెట్టడం దారుణం అన్నారు. ఎలిజిబిలిటీ టెస్ట్ తక్షణమే రద్దు చేయాలన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, సమస్యలను పరిష్కరించాలని కోరారు. సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన కూటమి పాలకులు, ఉపాధ్యాయుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు. పరిష్కారం కోసం ఐక్య పోరాటాలకు సిద్ధంగా ఉన్నామన్నారు.



మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల పై

- క్షేత్రస్థాయిలో ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలి.
- దిశా కమిటీ చైర్మన్, కాకినాడ పార్లమెంటు సభ్యుడు
- తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్

**కాకినాడ (మనసులో మాట) ఆగస్టు 29**




ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల పై క్షేత్రస్థాయిలో ప్రజలకు విస్తృత అవగాహన కల్పించి, మరింత మందికి లబ్ధి చేకూరేలా అధికారులు సమన్వయం తో పని చేయాలని కాకినాడ పార్లమెంటు సభ్యులు,దిశా కమిటీ చైర్మన్ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ అధికారులను కోరారు.శనివారం కాకినాడ జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి సమన్వయ,పర్యవేక్షణ (దిశా) కమిటీ సమావేశం దిశా కమిటీ చైర్మన్, కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ అధ్యక్షతన, జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ,అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి, జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్ తుమ్మల రామస్వామి,కమిటీ సభ్యులు,వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో కేంద్ర ప్రభుత్వ నిధులతో మంజూరైన అభివృద్ధి సంక్షేమ పనుల పురోగతిని దిశా కమిటీ సభ్యులు, వివిధ శాఖల అధికారులతో కలిసి చర్చించారు.

ప్రధానంగా మహిళా శిశు సంక్షేమశాఖలో అమలవుతున్న పోషణ్ వాటిక, వన్ స్టాప్ సెంటర్, ఇంటిగ్రేటెడ్ చైల్డ్ ప్రొటెక్షన్, బేటీ బచావో బేటీ పడావో, మిషన్ వాత్సల్య, అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పన విషయం లో పాఠశాల విద్యా శాఖకు సంబంధించి ప్రధానమంత్రి పోషణ్ డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం, పీఎం శ్రీ స్కూల్స్, సమగ్ర శిక్ష అభియాన్, రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్ కింద ప్రైవేటు పాఠశాలల్లో 25 శాతం అడ్మిషన్లు భర్తీ, వ్యవసాయ శాఖకు సంబంధించి ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, రాష్ట్రీయ కృషి వికాసం యోజన, నేచురల్ ఫామింగ్ కార్యకలాపాలు; ఏపీ మారిటన్ బోర్డు నుంచి కాకినాడ గేట్ వే పోర్టు, ఉప్పాడ ఫిషింగ్ హార్బర్, కాకినాడ డీప్ వాటర్ పోర్ట్, ఫిషింగ్ అర్బన్ ఆధునికరణ పనులు; గ్రామీణ నీటి సరఫరా శాఖ ద్వారా జలజీవన్ మిషన్ కింద ఇంటింటికి తాగునీరు పనులకు పురోగతి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ కింద పీఎంజీఎస్వై పనులు, స్కిల్ డెవలప్మెంట్ ద్వారా నిరుద్యోగ యువతకు శిక్షణ కార్యక్రమాలు అమలు; పశు సంవర్ధక,క్రీడా ప్రాధికార సంస్థ తదితర శాఖలలో అమలవుతున్న పనుల ప్రగతిని ఈ సందర్భంగా దిశా సమావేశంలో చర్చించారు.

ఈ సందర్భంగా కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ, విద్య, మహిళా శిశు సంక్షేమం ఇతర శాఖలలో జాతీయ పథకాల లక్ష్యాలను, ఆధునిక డ్రోన్ల సాంకేతికతను సమర్థవంతంగా అమలు చేసి, మరింత మందికి లబ్ధి చేకూరేలా అధికారులు కృషి చేయాలన్నారు. కాకినాడ పరిసర ప్రాంతాల్లో భవిష్యత్తులో రాబోయే పరిశ్రమలకు అవసరమైన మానవ వనరులను దృష్టి లో ఉంచుకుని,ముందే ప్రత్యేక నైపుణ్యాలపై యువతకు శిక్షణ ఇచ్చే దిశ గా అధికారులు ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. ముఖ్యంగా షిప్ బిల్డింగ్, కంటైనర్ తయారీ రంగంలో అపారమైన ఉపాధి అవకాశాలు ఉన్నందున, దానికోసం ప్రత్యేకంగా ఒక శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ అధికారులకు సూచించారు.

ప్రధానంగా ఫిషింగ్ హార్బర్ ఆధునీకరణకు రూ.72.42 కోట్లు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని ఎంపీ తెలిపారు.ఈ నిధులు మంజూరై మూడు నెలలు గడుస్తున్నప్పటికీ క్షేత్రస్థాయి లో ఎటువంటి పురోగతి లేకపోవడం పై ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సుమారు రెండు దశాబ్దాలు గా పెండింగ్లో ఉన్న ఈ ఆధునీకరణ పనులు పూర్తయితే కాకినాడ టౌన్, రూరల్ ప్రాంతాల మత్స్య కారుల జీవనోపాధి మెరుగు పడుతుందని స్పష్టం చేశారు.రాష్ట్ర మారిటైమ్ బోర్డు అధికారులు తక్షణమే స్పందించి,రానున్న ఒక వారం లోగా టెండర్ ప్రక్రియ ను పూర్తి చేసి పనులు ప్రారంభించాలని ఎంపీ స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం మత్స్యకారుల, రైతుల సంక్షేమం,సాగునీటి పారుదల రంగాలు,పంటల బీమా అమలుపై కీలకమైన నిర్ణయాల అమలుకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు.పంటల బీమాకు సంబంధించి గోదావరి జిల్లా వ్యాప్తంగా ఒకే రకమైన ఏకరూప పంటల బీమా వర్తించేలా ప్రత్యేక తీర్మానం చేసి ప్రభుత్వానికి నివేదించ నున్నట్లు తెలిపారు.ప్రకృతి వ్యవసాయం సాగు ను ప్రోత్సహిస్తూ రైతులకు పెద్ద ఎత్తున అవగాహన సదస్సులు కచ్చితంగా నిర్వహించాలని... ఎరువుల వాడకంతో జరిగే అనర్థాలను వివరిస్తూ శిక్షణ కార్యక్రమాల నిర్వహణ ఉండాలన్నారు. మొక్కుబడిగా కాకుండా ప్రయోగాత్మకంగా శిక్షణ తరగతులు ఉండడం ద్వారా సత్ఫలితాలు ఉంటాయని వ్యవసాయ శాఖ అధికారులకు ఎంపి సూచించారు.

మున్సిపల్ శాఖ,క్రీడా రంగాలు అద్భుతంగా పనిచేస్తున్నాయని కొనియాడుతూ,సహజ వ్యవసాయాన్ని మరింత విస్తృతం చేసేందుకు క్షేత్రస్థాయిలో పర్యార్యర్లను ప్రోత్సహించాలని సూచించారు.

**జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటి కి సురక్షిత తాగునీరు అందించే పనులను వచ్చే మార్చి లోపు పూర్తి చేయాలని అధికారులను సూచించారు.**

అలాగే పైపులైన్ల పనుల అనంతరం దెబ్బతిన్న రోడ్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని కలెక్టర్ ను కోరారు. స్థానిక పోర్టు యాజమాన్యం సహకారం తో ఇండోర్ స్టేడియానికి ఏసీ సౌకర్యం కల్పించే విధంగా తక్షణమే ప్రతిపాదనలు పంపిస్తామన్నారు.

దిశా సమావేశంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని, ప్రజా సమస్యలపై కూలంకషంగా చర్చించి తగిన పరిష్కారాల మార్గాలు సూచించినట్లు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.కేంద్ర ప్రభుత్వం నిధులతో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై దిశా కమిటీ ద్వారా ప్రత్యేక సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న వివిధ అభివృద్ధి,సంక్షేమ పథకాల పై సమగ్రంగా సమీక్ష నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లాలో కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాల (సెంట్రల్ స్పాన్సర్డ్ స్కీమ్స్) అమలుపై ప్రధానంగా దృష్టి సారించిన ఈ సమావేశంలో,గత సమావేశం లోని సూచనలపై తీసుకున్న చర్యల నివేదిక ను (యాక్షన్ టేకన్ రిపోర్ట్) విస్తృతంగా చర్చించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

ముఖ్యంగా ఉద్యానవనం (హార్టికల్చర్), వైద్య, ఆరోగ్య శాఖ, మహిళా శిశు సంక్షేమం, విద్య, అగ్రికల్చర్, ఇండస్ట్రీస్, స్కిల్ డెవలప్మెంట్, మున్సిపల్ శాఖలతో పాటు పీవీజీ రామ్జీ,పీఎంఈజీపీ, ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన, పోర్ట్అనుసంధాన పథకాలు క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలు జరిగేలో నిరంతర పర్యవేక్షణ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి మాట్లాడుతూ పంటల బీమా పథకం ద్వారా ఎక్కువ మంది రైతులు లబ్ధి పొందేలా జిల్లా కలెక్టర్ తీసుకున్న చొరవతో ఎక్కువ మంది రైతులు బీమా మొత్తాన్ని చెల్లించి లబ్ధి పొందే అవకాశాన్ని కల్పించినందుకు జిల్లా కలెక్టర్ ని డిసిసిబి చైర్మన్ అభినందించారు.

అనపర్తి శాసన సభ్యుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ పేద వర్గాల సంక్షేమాన్ని అభివృద్ధి ని దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని, వీటి ప్రయోజనం గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు అందేలా పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. తద్వారా ఎక్కువమంది కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగంచేసుకునేందుకు అవకాశం ఉంటుందని సూచించారు.

ఎల్ నినో ప్రభావం గురించి రైతులకు అవగాహన కల్పించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా వివిధ ప్రాజెక్టులను జిల్లాకు తీసుకోవడంలో కృషి చేస్తున్న ఎంపీ గారిని శాసనసభ్యులు ఈ సందర్భంగాఅభినందించారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, డిప్యూటీ సీఈఓ డి. శ్రీలలిత, పరిపాలనాధికారి ఎం. బుజ్జి బాబు, తదితరులు పాల్గొన్నారు

---

## ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి

**ఏలూరు, ఆగస్టు 29(మనసులో మాట)**



స్థానిక కలెక్టరేట్ ప్రాంగణంలో ని ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవీఎం) గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి శనివారం తనిఖీ చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్వహించిన తనిఖీల్లో భాగంగా గోడౌన్‌లోని భద్రతా ఏర్పాట్లను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గోడౌన్‌లో భద్రపరిచిన బ్యాలెట్ యూనిట్లు (బీయూ), కంట్రోల్ యూనిట్లు (సీయూ), వీవీప్యాట్ యంత్రాలను పరిశీలించారు. గోడౌన్‌కు ఏర్పాటు చేసిన భద్రతా సీల్స్, సీసీ కెమెరాల పనితీరు, అగ్నిమాపక పరికరాలు తదితర భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం పరిశీలన రిజిస్టర్‌లో కలెక్టర్ సంతకం చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ఈవీఎం గోడౌన్‌కు పటిష్ట భద్రత కల్పిస్తున్నట్లు తెలిపారు. గోడౌన్‌ను ఎప్పటికప్పుడు క్షుణ్ణంగా తనిఖీ చేసి సంబంధిత నివేదికలను ఎన్నికల సంఘానికి పంపిస్తున్నట్లు చెప్పారు. గోడౌన్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. భద్రతా ఏర్పాట్లలో ఎలాంటి లోపాలకు తావులేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

---

## అభివృద్ధిలో దూసుకుపోతున్న రాజమండ్రి రూరల్ నియోజకవర్గం

- ఎమ్మెల్యే గోరంట్ల

**రాజమహేంద్రవరం (మనసులో మాట) ఆగస్టు 29**



అభివృద్ధి కార్యక్రమాల్లో రాజమండ్రి రూరల్ నియోజకవర్గం దూసుకు పోతుందని రూరల్ శాసన సభ్యుడు గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు . శనివారం రూరల్ మండలం కోలమూరు పంచాయతీ ఆఫీషియల్ కాలనీ నందు 1.52 కోట్ల రూపాయలతో సీ.సీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించేందుకు శంకుస్థాపన ప్రకాశం ఎంప్లాయిస్ కాలనీ (సొసైటీ వద్ద) 2కోట్ల రూపాయలతో సి.సి రోడ్లు, డ్రైనేజీలు నిర్మించేందుకు శంకుస్థాపన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే గోరంట్ల ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ శనివారం 3.52 కోట్ల రూపాయలతో సి.సి రోడ్లు, డ్రైనేజీలు నిర్మించేందుకు శంకుస్థాపన చేశామని, కొంతమూరు, కోలమూరు, రాయుడుపాకల ప్రాంతాల్లో కోట్లాది రూపాయలతో మౌలిక సదుపాయాల నిర్మాణ పనులు జరుగుతున్నాయని, గ్రామంలో చాలా వరకు పనులు పూర్తి చేశామని, రాబోయే పుష్కరాలు నాటికి కొంతమూరు, కాతేరు రోడ్డును సెంటర్ లైటింగ్ తో రోడ్డును వెడల్పు చేసి డబల్ రోడ్డు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని తెలిపారు. రాష్ట్రంలో అనేక ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ కూడా ప్రజలకు సంక్షేమాన్ని అందిస్తూనే రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని, భారతదేశం లో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల కంటే మరెన్నో కార్యక్రమాలు అమలు చేస్తుందని, వీటన్నిటిని ప్రతి ఇంటికి వెళ్లి కొంత సమయం కేటాయించి ప్రజలకు అర్థమయ్యే విధంగా తెలియజేయాలని, బూత్ స్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు ప్రతి ఒక్కరూ పాల్గొని డోర్ టు డోర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం రెండేళ్ల నమ్మకం అభివృద్ధి సంక్షేమం కార్యక్రమం లో భాగంగా ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వ విజయాలను తెలియజేస్తూ ప్రజల వద్ద నుండి అభిప్రాయాలను అడిగి తెలుసు కున్నారు.

ఈకార్యక్రమం లో స్థానిక ప్రజా ప్రతినిధులు అధ్యక్షుడు పిన్నమరెడ్డి ఈశ్వరుడు, రాష్ట్ర వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు వాసిరెడ్డి రాంబాబు, యమన నారాయణ గౌడ్, కర్రీ అప్పలస్వామి, గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు ఉండవల్లి బంగారాజు, సొసైటీ అధ్యక్షుడు అడ్డాల శ్రీను, తాడేపల్లి నాగరాజు, ఎంపీడీవో సునీల్ ఆర్మ్‌స్ట్రాంగ్, పి.ఆర్ డి.ఈ రామకృష్ణ, ఏ.ఈ సంపత్ కుమార్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, దండమూడి శ్రీహరి, సయ్యద్ ఉమర్, షేక్ కాసిమ్, సలీమ్, గోకా శ్రీను, పాలడుగులు శ్రీనివాస్, కోమలి శ్రీను, వడ్డి రామక్రిష్ణ, బత్తిన కొండబాబు, తాటిపాక వెంకటేశ్వరరావు, వీరబాబు, అడ్డాల పెద్దశ్రీను, వేమగిరి రాజు, సుదీర్, అంగర రాజు, బెసే నటరాజ్, అల్లాడ వెంకటేశ్వరరావు, మల్లెమొగ్గల సత్యనారాయణ, కాసులమ్మ, సుల్తాన, బొప్పన లక్ష్మి, కొల్లి దుర్గా తదితరులు పాల్గొన్నారు